సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

28 ఆదివారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


# టిడిపి హయాంలోనే మైనార్టీల అభివృద్ధి

## టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి రితేష్ రెడ్డి



బద్వేలు మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీనవర్గాలను మైనార్టీలకు సేవలు అందించింది టిడిపి పార్టీ అని ఒకప్పుడు రాజకీయ నాయకులు వీరిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రం చూసేవారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి రితేష్ రెడ్డి అన్నారు. శనివారం బద్వేలు పట్టణంలోని పెద్ద మసీదు, వెంగమాంబ నగర్, రామాంజనేయ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత బీసీలకు మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత లభించిందన్నారు.వైసిపి మోసపూరిత మాటలకు మరో మారు బోల్తా పడితే రాష్ట్రాన్ని చేజేతుల అంధకారం లోకి నెట్టిన వారమవుతామని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పలు సామాజిక రాజకీయ 8లో

# 'వరద' జోరు.. టిడిపి హోరు...

**టిడిపి విజయమే లక్ష్యంగా నాయకులు**

**వరదకు మద్దతుగా ప్రవీణ్ సిద్ధం**

**ప్రొద్దుటూరులో గెలుపు బాటలో పెద్దాయన**

**కూటమి దెబ్బతో మారుతున్న రాజకీయ సమీకరణాలు**



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పసిడి పురంగా పేరు పొందిన మినీ ముంబై ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. నిన్న మొన్నటి వరకు కొంచెం వెనకంజిలో ఉన్న టిడిపి ప్రస్తుతం టిడిపి అభ్యర్థి వరదరాజుల రెడ్డి ప్రచార హెూరుతో, టిడిపిలో ఇతర నాయకుల మద్దతుతో ప్రొద్దుటూరులో టిడిపి జోరు కనిపిస్తుంది. ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌చార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వరదరాజులరెడ్డితో కలిసి పని చేసేందుకు సిద్ధమవడంతో ఒక్కసారిగా ప్రొద్దుటూరులో టిడిపి జోరు హై స్పీడ్‌లో కనిపిస్తుంది. ఒకవైపు వరదరాజు రెడ్డి అనుభవం, టిడిపి కూటమి బలం, అలాగే నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకుల మద్దతు ఇక్కడి టిడిపి గెలుపుకు బాటలు వేస్తున్నాయి. వరదరాజుల రెడ్డి హయాంలో ప్రొద్దుటూరులో జరిగిన అభివృద్ధి, గ్రామాలలో చేసిన మంచి పనులు, సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయనతో కలిసి నడిచిన బలమైన సీనియర్ నాయకులు, ప్రొద్దుటూరు



**విజయమే లక్ష్యంగా**

# సుగవాసి అడుగులు

**ప్రజల మనోభావాలకు దగ్గరగా ప్రచారం**

**రోజు రోజు కి బలం గా టిడిపి అభ్యర్థి**

**విస్తృత ప్రచారం,భారీగా మద్దతు**

రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజకీయంగా ఎంతో చరిత్ర, వర్గ,కుల రాజకీయాలకు నెలవైన రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గెలుపే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇక్కడి ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా వారి ఆకాంక్ష మేరకు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇక్కడి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని రాజంపేటలో తొలిసారి అడుగుపెట్టిన వెంటనే ఇక్కడి ప్రజలకు హామీ ఇవ్వడం, నియోజకవర్గంలో అడుగుపెట్టిన తొలి రోజే నుండే అందరిని కలుపుకొని సహకరించాలని విజ్ఞప్తి చేయడం తో బాల సుబ్రమణ్యంకు విజయ అవకాశాలు భారీగా మెరుగయ్యాయి. ఇక్కడి వర్గ రాజకీయాలు బాల సుబ్రమణ్యంకు అనుకూలంగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. రాజంపేటలో అడుగుపెట్టిన వెంటనే ఇక్కడి ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా జిల్లా కేంద్రంకు మద్దతుగా మాట్లాడడమే కాకుండా, ఏకంగా రాజంపేట సభలో చంద్రబాబు జిల్లా కేంద్రాన్ని ప్రకటించడంతో ఇక సుగవాసి గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాంతంలో పండ్ల తోటలు విస్తారంగా ఉండడంతో హార్టికల్చర్ హబ్ మార్చి రైతులకు గిట్టుబాటుధర కల్పిస్తానని, మెడికల్ కళాశాల, రైతాంగం తదితర సమస్యలను ప్రస్తావించి ఇక్కడి ప్రజలకు దగ్గరగా బాలసుబ్రమణ్యం వెళ్ళినట్లయ్యింది. ముఖ్యంగా నేతల స్వలాభాలకోసం వర్షాలకు తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తు చేయక తెగిపోయిన పించా ప్రాజెక్టుల పునరుద్ధరణకు, సోమశిల బ్యాక్ వాటర్ ద్వారా ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు మండలాల శివారు ప్రాంతాలలో సాగునీరు తీసుకు తీసుకువచ్చేందుకు బాలసుబ్రమణ్యం కృషిచేస్తారని నియోజకవర్గ ప్రజలే కాకుండా మేధావర్గం కూడా భావిస్తోంది. ఈయనకు మితంగా మాట్లాడుతూ చేతల మనిషిగా సుబ్రమణ్యంకు పేరుంది. వీరబల్లి, సుండుపల్లి మండల రాజకీయాలపై పూర్తి స్థాయి అవగాహనతో పాటు బాలసుబ్రమణ్యం ఆ రెండు మండలాల్లో పట్టు సాధించే దిశగా పావులు కదుపుతున్నారు. సోదరుడు సుగవాసి ప్రసాద్ బాబు పర్యటించడమే కాకుండా ముఖ్యనేతలను అనుకూలంగా మార్చుకోవడం, ఇక మిగిలిన రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో కూడా పట్టు సాధించేందుకు చేసిన కృషి ఫలించడం, తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశించి భంగపడిన నేతలందరి మద్దతు కూడా కూడగట్టుకోవడంలో బాలసుబ్రమణ్యం సఫలీకృతమయ్యారు. తనకి ఎవరితో విభేదాలు లేవని, అందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని బాలసుబ్రమణ్యం కుండ బద్దలు కొట్టారు. ఇప్పటికే నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో పార్టీ ఆఫీసును ప్రారంభించి తన స్థిర నివాసము 6లో

# మైదుకూరు అభివృద్దే లక్ష్యం

**జోరుగా పుట్టా సుధాకర్ యాదవ్ ప్రచారం**

**బ్రహ్మారథం పడుతున్న ప్రజలు - వలసలతో హెూరెత్తుతున్న టిడిపి**

**ఈసారి పసుపు జెండా ఎగడం ఖాయం అంటున్న శ్రేణులు**



కడపజిల్లాబ్యూరో, మేజర్‌న్యూస్: మైదుకూరు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఒక్క అవకాశం కల్పిస్తే మైదుకూరు రూపురేఖలే మార్చేస్తానని మాజీ టీటీడీ చైర్మన్, టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తెలియజేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ, నియోజకవర్గంలో తాను గెలిస్తే ఏమి చేయగలనో ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్తుండడంతో ప్రజల నుండి భారీ మద్దతు లభిస్తుంది. అలాగే వైకాపా నుండి టిడిపిలోకి రోజురోజుకీ వలసలు పెరుగుతుండడంతో ఈసారి గెలుపు ధీమాతో టిడిపి నాయకులు కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఇప్పటికే అన్ని మండలాలను చుట్టివేసి ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ మైదుకూరులో 4లో

# హ్యాట్రిక్ పై రఘురాముని గురి

**మండుటెండలోను ప్రచార హోరు - ప్రతి ఇంటిలోనూ సంక్షేమ అర్హులు**

**పక్కా ప్రణాళికలతో ముందుకు - సంక్షేమ అర్హులు అనుకూలం**

**నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు**

**అన్ని మండలాలలోనూ అనుకూల పవనాలు**



కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: మైదుకూరు నియోజవర్గంలో రఘురాముడు హ్యాట్రిక్ పై గురి పెట్టారని, బలమైన నాయకులు, సంక్షేమ పథకాల అర్హులు, జగనన్న చరిష్మాతో హ్యాట్రిక్ కాయమంటూ వైకాపా శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవానికి తోడు ఇప్పటికే అనేక మార్లు శాసనసభ్యులుగా మైదుకూరులో పనిచేసిన అనుభవం ఉండడం, 2014, 19 ఎన్నికలలో విజయం సాధించి హ్యాట్రిక్ దిశగా మైదుకూరు వైకాపా అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి అడుగులు వేస్తున్నారు. బలమైన వైకాపా క్యాడర్, ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, కడప జిల్లాలో వైకాపా కి ఉన్న ఆదరణ మైదుకూరులో గెలుపుకు డోకా లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక మండలాలలో బలమైన నాయకులు ఉండడం, ఆర్థిక అంగ బలం పుష్టిగా ఉండడం, మాలుమూల గ్రామాలలోనూ 7లో

# చంద్రబాబు వస్తే క్షామం జగన్ వస్తే సంక్షేమం



పీలేరు మేజర్ న్యూస్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం అయితే ఐదు సంవత్సరాలు కరువుతో అల్లాడాల్సి వస్తుందని జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే ఇప్పుడున్న సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ్ముడి కుమారుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీలోని కొత్తపేట కొండ్రెడ్డి గారి పల్లి పెద్దిరెడ్డిగారి పల్లి, బెస్తపల్లి, బండమీద దళితవాడ, నాయన వారి పల్లి, గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేశారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులతో పాటు సచివాలయాల ఏర్పాటు రైతు భరోసా కేంద్రాలు విలేజ్ క్లినిక్లు, ఏర్పాటు చేశామని ప్రతి గ్రామానికి త్రాగునీటిని అందిస్తున్నామని సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్ రెడ్డి మాజీ సర్పంచ్ కంభం భాస్కర్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణారెడ్డి, తో పటు వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న టిడిపి

**వైసీపీని వీడి టిడిపిలో చేరిన 20 కుటుంబాలు**

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సూర్యనారాయణ రెడ్డి**



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లోని కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని జి కొత్తపల్లిలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బద్వేల్ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు, త్వరలో రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బద్వేల్ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీరందరూ ఓటు వేసి అందరి చేత ఓటు వేపించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు ఇటీవల వరుసగా అట్లూరు మండలంలో వైసిపి పార్టీకి ఎదురు దెబ్బ తగులుతోంది గురువారం కామసముద్రం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు టిడిపి లో చేరగా శనివారం కుంభగిరి గ్రామ పంచాయతీలోని జి కొత్తపల్లి గ్రామానికి చెందిన కాళహస్తి సుబ్బారెడ్డి, కాళహస్తి వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డి, ఎస్సీ కాలనీలోని కోటపాటి ఓబయ్య, నాగసుబ్బయ్య వారి అనుచరులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి , రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి , రాజశేఖర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, రసం చెంచిరెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు జయ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకీ ఋషికేశవ, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, శివ, నర్సారెడ్డి, పొత్తపి నరసింహ,మస్తానయ్య, ఈశ్వర్ రెడ్డి, వెంకటేష్, చిన్నపరెడ్డి, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, అరవ శేషారెడ్డి, టైలర్ ఐవారయ్య పాల్గొన్నారు.

## షాజహాన్ బాషా గెలుపు అభివృద్ధికి మలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపుతోనే మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం చిప్పిలిలో శనివారం యువ నాయకుడు బీదం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో విస్తృ తంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ నాయకులు బండి ఆనంద్,టిడిపీ సీనియర్ నాయకులు చెంగ్రాయుడు, చంద్రప్ప, వర ప్రసాద్, వెంకట్రమణ, కిరణ్, నయాజ్, శేఖర్, బీదం శివ కుమార్, బండి అమర, గంగులు, జీవీ నాయుడు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలు,యువత భవిష్యత్తు కోసం మూడు పార్టీలు ఏకమయ్యాయన్నారు. ఈ ఐదేళ్ల వైకాపా పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి జరుగలేదన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముం దంజ వేయాలంటే చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎన్డీఏ కూటమి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ ప్రచారంలో జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ దూసుకుపోతున్నాడు రైల్వే కోడూరు పట్టణంలోని న్యూ కృష్ణానగర్, జగడంపల్లి తదితర ప్రాంతాలలో మైనార్టీలు శనివారం జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు నార్జాల హేమరాజ్, బీసీ నాయకులు ఆనంద్ యాదవ్, మైనార్టీ నాయకుడు లాల్ బాషా, నాయకురాలు మెహతాజ్, మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు ఖాయం అన్నారు. వైసీపీ అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు ఓడించే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ముమ్మర ప్రచారం సాగుతోందన్నారు. నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటూ అరవ శ్రీధర్ గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నార్జాల హేమ్ రాజ్, ఆనంద యాదవ్, లాల్ బాషా, మెహతాజీ బేగం, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు..

## కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల గెలుపుకు కృషి చేస్తాం

### జిల్లా ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ తరపున కడప ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల గెలుపుకు కృషి చేస్తామని జిల్లా ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల కోసం వైసీపీ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. మణిపూర్ ఘటనను జగన్, చంద్రబాబు ఖండించక పోవడం దారుణమన్నారు. బిజెపి గెలిస్తే క్రైస్తవ, మైనారిటీలకు, ముస్లిం మైనారిటీలకు ప్రయోజనం వుండదని, ఏపిలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో క్రైస్తవులకు అనేక పథకాలు అందించారని, వాటిని కొనసాగించడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనం కోసం సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల తన యాత్రలో క్రైస్తవుల కోసం మాట్లాడుతున్నారని, ఆమె ఎంపీగా గెలిస్తే క్రైస్తవుల సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావిస్తారని వివరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, జిల్లా ఇండి పెండెంట్ ఫాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు లాజర్, కిషోర్, రాజేష్, డేవిడ్, ప్రభుదాస్, ఇమ్మానుయేలు, రాజ్, జాన్, పాల్, ప్రేమ్, చంద్రపాల్, సుబ్బారావు పాల్గొన్నారు.

## సీఎం జగన్ నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అధికారం చేపట్టి ఐదేళ్ల కాలం పూర్తయినా జాబ్ క్యాలండర్ లేక యువతరంపై జరిగిన దాడికి తెలుగు యువత నిరసన తెలిపింది.శనివారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మదనపల్లి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ, ప్రణయ్, గగన్, జశ్వంత్, లలిత్, శివ, ముంబై దుర్గా తెలుగుయువత సభ్యులు స్టిక్కర్లు వేసుకొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో జరిగే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో స్టికర్ సీఎంకు ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఒక్క అవకాశం ఇచ్చినందుకు ఐదేళు యువతతో ఆడుకున్నందుకు తగిలిన గాయాలన్నారు. నుదిటిపై తగిలిన చిన్న గాయానికి స్టికర్ సీఎం ఎన్నికలు ముగిసేదాకా నుదిటి పై బ్యాండేజ్ తీయకుండా ఓటర్లని ఏమార్చాలని చూస్తున్నారని ఆరోపించారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేల్ ప్రాంతం పారిశ్రామికంగాను, వ్యవసాయ రంగంలోను అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటేసి అభ్యర్థి బొజ్జ రోషన్నను గెలిపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిప్పలూరి రామ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం పోరుమామిళ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి రోషన్నను గెలి పించడం ద్వారా నరేంద్ర మోడీచూపు బద్వేలు వైపు పడుతుందని, తద్వారా బద్వేల్ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ప్రజలు గ్రహించి బిజెపికి ఓటు వేయాలని కోరారు. బద్వేల్ నియోజకవర్గానికి వైసిపి నాయకులు చేసింది ఏమీ లేదన్నారు. తాగునీరు, సాగునీరు, రైతు సమస్యలపై ఎటువంటి శ్రద్ధ చూపలేదని, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా బద్వేల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావిస్తే, ఆ నీటిని ముద్దనూరులోని థర్మల్ ప్రాజెక్టుకు, బద్వేల్ లోని సెంచరీ ప్రాజెక్టుకు తరలించి పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తు న్నారని విమర్శించారు. బద్వేల్ ప్రాంతంలో పంటలకు నీరు లేక అనేక ప్రాంతాలలో పంటలు ఎండిపోయాయని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందు బాటులోకి తెచ్చిందని, మహిళలకు అనేక కార్యక్రమాలను చేపట్టిందని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో వైఎంఆర్ ప్రసాద్‌రావు, కిసాన్ సెల్ కార్యదర్శి పండరి, మైనార్టీ సెల్ సెక్రెటరీ షకీలా బేగం, ప్రభుకుమార్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా నుంచి తెదేపాలోకి భారీ చేరికలు



వీరబల్లి,మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని గురప్ప గారి పల్లె పంచాయతీలో తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గురప్పగారిపల్లి కి చెందిన వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ మహేశ్వర రాజు, వైకాపా నాయకులు, హరిరాజు, రామయ్య రాజు కొత్త వడ్డేపల్లికి చెందిన 50 కుటుంబాల వరకు వైసిపి పార్టీని వీడి తేదేపాలోకి చేరారు. వారందరికీ సుగవాసి ప్రసాద్ బాబు కండువాలేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్మి చేరిన వారందరికీ తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా వారిని పూలమాలలతో సన్మానించి ఘనంగా సత్క రించారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి మా అన్న రాజంపేట టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు బానుగోపాల్ రాజు, టీడీపీ నాయకులు రెడ్డెప్పరెడ్డి, అమరేశ్వర రాజు, సురేంద్రారెడ్డి, శ్రీధరరెడ్డి, పద్మనాభ రెడ్డి, చలపతినాయుడు, వీరనాగిరెడ్డి, మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి,సారథి రాజు,ప్రతాప్ రెడ్డి, బూషయ్యా నాయుడు, ధర్గం ఆంజనేయులు నేతి రమేష్, గుదే నాగార్జున, చల పతి, నాగప్ప నాయుడు, గంగయ్య, సుధాకర్ రాజు, సుబ్బరామ రాజు, నాగ య్య, వెంకటరమణ, రామకృష్ణరాజు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకులుగా అతికారి కృష్ణ



సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్ధవటం గ్రామ నివాసి మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారికృష్ణ తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకులుగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించ డంపై కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఏర్పడింది. రాజంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు అధిష్టానం గుర్తించి ఆయనకు బాధ్యతలు అప్పజెప్పిందని, పార్టీ కార్యకర్తలు తెలియజేశారు . ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అధిష్టానం అప్పగించిన పని పార్టీ విధేయులుగా అంకిత భావంతో తిరుపతి నియోజక వర్గంలో జనసేన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతానని తిరుపతి నియోజక వర్గంలో పార్టీ అభ్యర్థి విజయం ఖాయమని ఆయన అన్నారు.

## షాజహాన్ బాషా, కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యం

### 33వ వార్డులో టిడిపి నాయకుల విస్తృత ప్రచారం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులైన షాజహాన్ బాషా,కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం జోరందుకుంది. ఇందులో భాగంగా శనివారం నీరుగట్టువారిపల్లిలోని 33వ వార్డు పరిధిలో ముమ్మర ప్రచారం నిర్వహించారు.టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారానికి మాజీ కౌన్సి లర్లు రామిశెట్టి ఆంజనేయులు,రామిశెట్టి నీలకంఠ, సీనియర్ నాయకులు కమలామర్రి కృష్ణ, రామిశెట్టి రత్నమయ్య, రమేష్ బాబు నాయుడు, మర్రిపాటి రమేష్ బాబు, విశ్వనాథ్, పురుం శంకర, రామిశెట్టి మహేష్,రెడ్డి శేఖర్, సుబ్బ రాము, సహదేవ, చౌడయ్య, విశ్వనాథ్ రెడ్డి,బాబు రెడ్డి, వెంకటేష్ రాయల్, రామకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపి పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.అన్ని రకాల చార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని విమర్శించారు.ప్రజలకు మేలు జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజలను ఆదుకుంటామన్నారు.మహిళల కోసం నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం పథకాల అమలతో పాటు పెన్షన్ రూ.4000లు అందజేయడం, మరి న్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.కేంద్రం సహకా రంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అన్ని విధాల అభివృద్ధి చేస్తారన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలన్నారు. త్వరలో జరుగబోవు ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై,ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని పుత్త నర సిం హారెడ్డి అల్లుడు డాక్టర్ యశ్వంత్ రెడ్డి, ఆయన కుమార్తె డాక్టర్ దివ్య, ప్రముఖ డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు, స్థానిక కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్లో జేవినగర్, ఎస్సార్ నగర్ సాయి ప్రతాప్ నగర్ నందు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ స్టిక్స్ పథకాలను వారు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు వివరించి కమలాపురం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుత్త చైతన్య రెడ్డికి కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి ల సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని వారు కోరారు, వైసీపీ పాలన జరిగిన అవినీతిని భూ కబ్జాలను వివరించి ఇవన్నీ పోవాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏటూరి రామచంద్రారెడ్డి ఆర్ఎస్ బ్రదర్ వీర కుమార్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పేరు ప్రసాద్, నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు

## వైసీపీలో చేరిన టిడిపి కుటుంబాలు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణంలోని న్యూ కాలనీలో చిట్టిబోయిన నారాయణ రమణ గణేష్ శ్రీనివాసులు వెంకటేశు వారి కుటుంబ సభ్యులు జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూల సుధీర్ రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైఎస్ఆర్సీపీలో చేరారు. వారందరిని ఎమ్మెల్యే, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ జగన్సీఎం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రచారానికి జననీరాజాలు



సిద్ధవటం , మేజర్ న్యూస్ ఊరు ఊరే కదిలింది ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తామని, మహిళల హారతులతో బిజెపి తెలుగుదేశం జనసేన కలయికతో గ్రామ గ్రామాలు కదిలి వచ్చాయి, పెద్దపల్లి గ్రామ పంచాయతీ మలి నేనిపట్నం, భాకరాపేట శివునిపల్లి మిట్టపల్లి, పెద్దపల్లి ఎగువ దిగువ కొత్త హరిజనవాడ పేరయ్య గారి పల్లి గ్రామాల్లో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం సోదరుడు జానకిరామ్కు మహిళలు హారతులు పడుతూ ఘన స్వాగతం లభించింది. ఎన్డీఏ కూటమికి అడుగడుగునా జననీరాజాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి తరపున రాజంపేట తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం పార్లమెంట్ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ముఖ్యమంత్రి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల పక్షపాతి, కులం మతంవర్గం చూడకుండా పార్టీ చూడకుండా చెప్పిన వాగ్దానాలు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, సూపర్ సిక్స్, పథకాలు ప్రతి మహిళకు నెలకు ఉచితంగా 1500 రూపాయలు అందిస్తారని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలు డ్వాక్రా మహిళలకు రుణాలు అందించడం ఇవన్నీ కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలు చెప్పిన వాగ్దానం అమలు చేస్తాడని సిద్ధవటం మాచుపల్లి వంతెన పూర్తి తెలుగుదేశం పార్టీ అమలు చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మండల బూత్ కన్వీ నర్లు పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు బిజెపి పార్టీ కార్యకర్తలు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దాడులు చేసే ప్రభుత్వాన్ని ఓడించాలి

### టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ దాడులు చేసే ప్రభుత్వాన్ని ఓడించాలని స్థానిక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ప్రజలకు తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని అన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో జరిగిన అరాచకాలపై ఛార్జ్ షిట్ విడుదల చేశామన్నారు. వివేక హత్య కేసులో అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. వివేక హత్య కేసులో హంతకులను కాపాడుతున్న జగన్ ప్రభుతానికి ఇదే చివరి ఎన్నికలని తెలిపారు. సొంత చెల్లి జగన్పై వ్యతిరేకంగా ప్రచారం చేస్తుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రేపు నెల 1వ తారీఖున పించన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మంచి శివకుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకు ఓటేయాలి

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీరాములు



ఖాజీపేట మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మళ్లీ అటువంటి అభివృద్ధి విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనిపించాలంటే రాష్ట్ర ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని మైదుకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండ్లకుంట్ల శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ, బీచువారిపల్లి రోడ్డు, అగ్రహారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడంతో పాటు అభివృద్ధి అనేది ప్రజలకు కళ్ళ కు కట్టినట్లు చూపించారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలనే గత తెలుగుదేశం పార్టీ ప్రస్తుత వైకాపా ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు మేల్కొని హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘన కిషోర్ కుమార్ రెడ్డి, వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమం టీడీపీ కూటమితోనే సాధ్యం

### మారెడ్డి చందన రెడ్డి,మారెడ్డి సాహితీ రెడ్డి, మారెడ్డి మేఘన రెడ్డి



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని, సుజాత హాల్, ఏరియాల నందు పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వ హించిన మారెడ్డి చందన రెడ్డి, మారెడ్డి సాహితీ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలను సూపర్ సిక్స్ పథకాల గురించి మహిళలకు వివరించారు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి మహిళలకు వివ రిస్తూ మహిళల సంక్షేమానికి పెద్ద పీట చంద్రబాబు నాయుడు పాలన వల్లనే జరుగుతుందని అన్నారు. సందర్భంగా రాబోయే ఎన్నికల్లో టీడీపీ కుటమీ అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భుపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. కార్యక్రమం లో పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు షేక్ మహబూబ్ బాషా, తుగుట్ల సిద్ధారెడ్డి, తూగుట్ల మధు సూదన్ రెడ్డి,నల్లగారి భాస్కర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి వెంకటరామిరెడ్డి, గంగాధర్ రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలంలోని సుంకేసుల పల్లె, ఈదుల పల్లె గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రచారం చేపట్టింది. ఈ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బద్వేల్ నియోజకవర్గం అభ్యర్థి విజయ జ్యోతి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డి లకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు డా"అన్వర్ సిపిఐ నాయకులు కేశవ,రవి, పిడుగు మస్తాన్,మరియు వామ పక్షాలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటేద్దాం

### మారెడ్డి జయ భరత్ రెడ్డి



తొండూరు మేజర్ న్యూస్: సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివెందులను అభివృద్ధి వైపు నడిపిద్దాం అని భరత్ రెడ్డి అన్నారు. పులివెందుల నియో జక వర్గం తొండూరు మండలంలోని భద్రంపల్లె, కొత్తపల్లె, గ్రామల నందు ఎన్నికల ప్రచారం నిర్వహించిన పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) సోదరుడు మారెడ్డి జయ భరత్రెడ్డి ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో టీడీపీ కుటమీ అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భుపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగిం ది. కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ అధ్యక్షుడు శివ మోహన్రెడ్డి తొండూరు మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చేది కూటమి ప్రభుత్వమే



వేంపల్లె మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వచ్చేది కూటమి ప్రభుత్వమేనని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. శని వారం మండల పరిధిలోని ఇడుపులపాయ, మారుతి నగర్లో కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ 6 పథకాల గురించి కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో ఒరిగిందేమి లేదని, అన్ని వర్గాల వారికి, ముఖ్యంగా యువతకు మోసం చేసిందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్. రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డి కు తమ విలువైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రవితేజరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, స్థానిక టిడిపి నాయకులు పిపి చెంగ్రాయుడు, వెంకటస్వామి, పోతిరెడ్డి శివ, గోపి, బాలముని, గంగాధర్, లక్ష్మణ్, గంగరాజు పాల్గొన్నారు.

## పుట్టా ఆధ్వర్యంలో వైకాపా నుంచి టిడిపిలో చేరిక



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మున్సిపాలిటీలోని 15వ వార్డుకు చెందిన వైకాపా నాయకులు బండి సుబ్బరాయుడు, బండి రాజా, వారి అనుచర వర్గం దాధాపు 50 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా ఆరాచకపాలనలో సామాజ్య ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారని వీరందరూ రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి టిడిపిని గెలిపించుకొని నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకునేందుకు సమిష్టిగా కృషిచేయాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.

## మైదుకూరు అభివృద్దే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి



టిడిపి జెండా ఎగరవేసేందుకు శరవేగంగా పావులు కదుపుతున్నారు. మాజీ మంత్రి సీనియర్ నాయకులు డిఎల్ రవీంద్రారెడ్డి బహిరంగంగానే పుట్టాకు మద్దతు ఇవ్వాలని పిలుపునివ్వడం తో తెలుగుదేశం శ్రేణుల్లో జోష్ కనిపిస్తుంది. పుట్టాకు టిడిపి అధిష్టానం వద్ద మంచి పలుకుబడి ఉండడంతో మైదుకూరు ఎమ్మెల్యేగా గెలిస్తే భారీగా నిధులు తీసుకువచ్చి మైదుకూరు అభివృద్ధిని జిల్లాలోనే ముందుండేలా నడిపిస్తానని హామీ ఇవ్వడం, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అది ప్రజల్లో చేరువయ్యేలా ముందుండి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడంతో మైదుకూరులో పుట్టాకు అనుకూలంగా పరిస్థితి తయారవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 'వరద' జోరు.. టిడిపి హోరు...

మొదటిపేజీ తరువాయి



పట్టణంలో బలమైన సామాజిక వర్గాలు టిడిపికి మద్దతుగా నిలుస్తుండడంతో ఈసారి రాజకీయ పెద్దాయన మరోసారి అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకున్నారు. రోజురోజుకి ప్రొద్దుటూరులో టిడిపి బలం పెరుగుతూ ఉండడం, చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ప్రొద్దుటూరులో బహిరంగ సభ ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రొద్దుటూరు పై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇవ్వడంతో టిడిపికి ఇక్కడ అనుకూల ఫలితం రాబోతున్నట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే నియోజకవర్గ సీనియర్ నాయకులు కూడా వరదరాజు రెడ్డికి మద్దతుగా, టిడిపి గెలుపుకు కృషి చేసేందుకు ముందుకు రావడంతో ప్రస్తుతం ప్రొద్దుటూరులో వరద జోరు టిడిపి హెూరు అనే నినాదంతో ప్రచారం మారుమోగుతుంది. మొత్తానికి పసిడిపురంలో పసుపు జెండా ఎగరే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# వత్తలూరు రిజర్వాయర్‌ను నిర్మిస్తాం

### ప్రతి గడపలోనూ మేనిఫెస్టో గురించి వివరించండి - ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం -అభివృద్ధి మా ఎజెండా - రానున్నది వైసిపి ప్రభుత్వం మరోసారి ఆదరించి ఆశీర్వదించండి: ఎంపీ మిథున్ రెడ్డి..





పుల్లంపేట , మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎస్వి కళ్యాణ మండపం నందు నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా రాజంపేట ఎంపీ మరియు ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పార్టీకి కష్టపడి సేవలందించిన ప్రతి ఒక్కరి కూడా పార్టీ మేము అండదండలుగా నిలబడటానికి నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో 99.9శాతం అమలు చేయడం జరిగిందని అదేవిధంగా మ్యానిఫెస్టో అంటే వైసీపీ ప్రభుత్వం ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాగా భావిస్తుందని టిడిపి మాత్రం మేనిఫెస్టో అంటే ఒక బూటకపు హామీలు లాగా భావిస్తుందని తెలిపారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అను నన్ను మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు ప్రజలకు తెలిపారు. ప్రతి కార్యకర్త కూడా ప్రతి గడప గడప తిరిగి వైసిపి ప్రభుత్వం చేసిన పథకాల తీరును వివరిస్తూ 2024 లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేయబోయే సంక్షేమ పథకాలు అభివృద్ధి నవరత్నాలు తదితర వాటి గురించి క్షుణ్ణంగా గడపగడపలో తెలియజేయాలని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఏనాడు కూడా తమ కంటే ఎక్కువ సీట్లు గెలుచుకున్న దాఖలాలు 40 ఏళ్ల చరిత్రలో లేదని పేదవారికి పెత్తందారికి మధ్య జరిగే ఈ కురుక్షేత్రంలో ప్రజలందరూ ఆలోచించి ఓటేయాలని వైసిపి సారథ్యంలోని జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి మనందరం కలిసి కట్టుగా పనిచేయాలని తెలిపారు. మేనిఫెస్టో అంటే దాని నిర్వచనం పవిత్ర గ్రంథం లాగా మార్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలపారు. రాష్ట్ర ప్రజలకు కూడా జగన్మోహన్ రెడ్డి పథకాలకు ఆకర్షితులై టిడిపి జనసేన బిజెపి నుంచి కూడా నాయకులు వైసిపి పార్టీలోకి క్యూ కడుతున్నారని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అమలు తీరు దేశంలోని ప్రథమ స్థానంలో మన రాష్ట్రం ఉందంటే దానికి మూల కారణం జగన్మోహన్ రెడ్డి అని తెలియజేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడుకి ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేకనే జనసేన, బిజెపి తదితర పార్టీలను కలుపుకొని ఎన్నికల పోటీ చేస్తున్నారని తెలియజేశారు. తోడేళ్లన్నీ ఏకమైన తమను తన పార్టీని ఏమి చేయలేరని తెలిపారు. చంద్రబాబు నాయుడు ని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఏదోరకంగా ఓట్లను దొబ్బుకోవాలని చూస్తున్నా చంద్రబాబుకి 2019లో పట్టిన గతే మరల మళ్లీ పడుతుందని చెప్పారు .సీఎంగా పనిచేసిన సమయంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పించా ప్రాజెక్ట్ పనులను అడ్డుకున్నారని ఆరోపించాలను. కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం గా పనిచేసి ఇప్పుడు సిగ్గు లేకుండా బిజెపి ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నందుకు సిగ్గుండాలి అని తెలిపారు. ఒక్క జగన్మోహన్ రెడ్డి తో పోటీ పడలేకనే ముగ్గురు నలుగురులతో కలిసి ఎన్నికలకు వస్తున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు పిరికిపందనని తెలపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి,ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, జడ్పిటిసి గీతా రామనాథం, వైస్ ఎంపీపీ జై శంకర్ నాయుడు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, ముద్దా రామ సుబ్బారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ హరినాథ్ రెడ్డి, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, దలవాయిపల్లి మాజీ సర్పంచ్ మల్లికార్జున రెడ్డి, సిద్దు, కుమార్ రెడ్డి, మూరి శంకర్ రెడ్డి, వెంకటరెడ్డి, రాము, సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సొగసులా..!

### రాజంపేట బిజెపిపార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.



ములకలచెరువు, మేజర్‌న్యూస్, మొలకలచెరువు మండల కేంద్రంలో శనివారం కేజీఎన్ కళ్యాణ మండపంలో రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకొని పబ్బం గడుపు కోవడం సిగ్గుచేటని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్తారని తీవ్ర విమర్శలు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం సహకారంతోనే ఆంధ్ర రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. కేంద్రంలో దశాబ్ద కాలంగా ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలనతో మచ్చలేని నాయకుడుగా నిలిచాడని రాబోయే ఎన్నికల్లో సైతం 300 సీట్లకు పైగా మెజారిటీతో ఎన్డీఏ ఘనవిజయం తప్పదని జోశ్యం చెప్పారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా వైకాపా పాలన అవినీతిమయంగా మారి ముఖ్యమంత్రి నుండి మంత్రులు దాకా అడ్డగోలుగా అవినీతికి పాల్పడి దోచుకుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఇసుక, మైనింగ్, మద్యం, పేదల భూములు ఆక్రమణ చేశారని నిలదీసిన ప్రతిపక్షాల పై దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులు బనయించడంతోపాటు హత్య రాజకీయాలకు తెర తీసినట్లు చెప్పారు. సమైక్య రాష్ట్ర చివరి ముఖ్యమంత్రిగా జిల్లాకు ఎంతో సేవ చేశానని కలికిరిలో యూనివర్సిటీతో పాటు సైనిక్ స్కూల్, సాగునీటి ప్రాజెక్టులకు సహకారంతోపాటు తంబళ్లపల్లి నియోజకవర్గానికి ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 6 మండలాలకు మోడల్ స్కూల్స్ మంజూరు చేశానన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో మా మామ దివంగత మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్ రెడ్డి లేని లోటు కనబడుతోందని ఆయన సారధ్యంలో తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎన్నో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. నేటి వైకాపా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పేరుతో దండుకోవాలని చూస్తున్నట్లు చెప్పారు. నూజివీడు దగ్గర నిర్మిస్తున్న ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదని చివరకు పర్యావరణ శాఖ 100 కోట్లు జరిమానా విధించడం వారి చేతగానితనానికి నిదర్శనమన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు, లింకు రోడ్లు వేసామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన 274 కోట్లు నిధులతో రోడ్లు నిర్మించి గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పెద్దిరెడ్డి కుటుంబం ఏ అభివృద్ధి పని చేపట్టిన వారి కోసం కష్టపడిన ఏ కార్యకర్తకైనా ఒక్క పని అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంట్రాక్టు పనులతో పాటు తంబళ్లపల్లెకు సమీపంలో యథేచ్ఛగా అక్రమ మైనింగ్‌తో పాటు పిటిఎం మండలంలో ఇసుక అక్రమ రవాణా, వందల ఎకరాల నిరుపేదల భూములు ఆక్రమించి మాఫియా సామ్రాజ్యం సృష్టించినట్లు చెప్పారు. వీరి అరాచకాలకు అడ్డుకట్ట వేయడానికే రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో తన గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డిని ప్రత్యర్థులు ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని అయినా అన్నిటిని అధిగమించి తంబళ్లపల్లె బరిలో నిలవడం ఆయన సాహసానికి నిదర్శనమన్నారు. యువకుడు, విద్యావంతుడు, రైతులు, బడుగు బలహీన వర్గాల కష్టాలు తెలిసిన వ్యక్తి జయచంద్ర రెడ్డి చేస్తున్న సామాజిక సేవకు తోడుగా ఎమ్మెల్యేగా ఆయనను ఎన్నుకుంటే తంబళ్లపల్లె సర్వతో ముఖాభివృద్ధి సాధించడం ఖాయమన్నారు. తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రావడం శుభసూచకమన్నారు. ఆయనను ఎంపీగా గెలిపించుకుంటే కేంద్ర ప్రభుత్వం నుండి తంబళ్లపల్లె నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారంతోపాటు సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, రహదారులు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సులభతరం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు లోకేష్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వీన్ తాజ్, తంబళ్లపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం, జనసేన, బిజెపి, మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో అరాచకపాలనను తరిమి కొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. స్థానిక నాయకులు మార్తల గురివిరెడ్డి చీమల రాజశేఖర్ రెడ్డి మేస్త్రి సుబ్బారెడ్డి చిల కల కృష్ణారెడ్డి మైలగారి నాగేంద్ర ప్రసాద్ ఆవుల కృష్ణారెడ్డి ఉండేల రాజశేఖర్ రెడ్డి బస్సు భాస్కర్ సన్నన్న మునీశ్వరెడ్డి శివారెడ్డి మాధవ్ భరత్‌కుమార్‌రెడ్డి శ్రీకాంత్ హర్ష నరసింహారెడ్డి యువ నాయకులు బచ్చల వీరప్రతాప్ బిజెపి నాయకులు కోనేటి కృష్ణ ప్రదీప్ కుమార్‌రెడ్డి మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, కౌన్సిలర్ వంగ నూరు మురళీధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సీతా రామిరెడ్డి వద్దిబాలుడు పాల్గొన్నారు.

## జగన్‌కు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి

### మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్:-సంక్షేమము అభివృద్ధి అనేవి రెండు జగన్మోహన్ రెడ్డికి రెండు కల్లుగా పరిపాలన అందిస్తున్నారని మున్సిపాలిటీ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా పులి వెందుల మున్సిపాలిటీలోని జయమ్మ కాలనీ, వాసవి కాలనీలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ తన మేనిఫెస్టోలో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను మోసగించారని తెలిపారు ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో బూటకపు హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారు అని వారి మోసపూరిత హామీలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని సూచించారు. రాష్ట్రంలో వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి మన వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షాన నిలబడ్డారని ఆయన గుర్తు చేశారు. కావున మే 13న జరగబోవు ఎన్నికలలో ఎమ్మెల్యేగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైయస్సార్ యూనియన్ ట్రస్ట్ చైర్మన్ ఇరికిరెడ్డి వీరారెడ్డి, రియల్ టర్ హరి, కౌన్సిలర్లు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భువనగిరిపల్లె ప్రచారంలో యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట మేజర్ న్యూస్ : ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజక వర్గం ఊటుకూరు పంచాయతి భువనగిపల్లె లో జనసేన ,బిజెపి, టిడిపి కూటమి బలపరిచిన రాజంపేట పార్లమెంటు మరియు అసెంబ్లీ అభ్యర్థులకు మద్దతుగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ ప్రచారంలో యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని మరియు రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇప్పుడు ఉన్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు అతికారి కృష్ణ, మలిశెట్టి వెంకటరమణ,బిజెపి నాయ కులు పోతు గుంట రమేష్ నాయుడు, నాగోతు రమేష్ నాయుడు,జనసేన పార్టీ నాయ కులు కోలాటం హరికృష్ణ ,కొండా హరిశంక జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి



కలసపాడు మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ అభివృద్ధిని చూసి ప్రజలందరూ ఓట్లు వేయాలని జడ్పీటీసీ గురివి రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి, చెన్నారెడ్డిపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దాసరి సుధా, కడప పార్లమెంట్ అభ్యర్థి వై.ఎస్ అవినాష్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పదవి కాలంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారు అన్నారు. పేద, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. తెలుగంగ ఎడమ కాలువ ద్వారా కలసపాడు మండలంలోని గ్రామాలకు సాగునీరు అందించి కరువు ప్రాంతంలో కూడా అందుకున్నారు అని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఇరువురికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు, ఇంటింటికి తిరిగి జగన్ చేసిన పథకాలను వివరించి ఓట్లు వేలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సగిలి సుదర్శన్, సర్పంచ్, మండల నాయకుడు రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు అన్నా రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ నిర్మల నారాయణ, మండల నాయకులు సింగ రయ్య, దేవసాని శ్రీనివాసులు రెడ్డి, రామాపురం అంకిరెడ్డి, శంకవరం భాస్కర్ రెడ్డి, లింగారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ కొత్తపల్లి రంగారెడ్డి, పంచాయతీ నాయకులు నాగిరెడ్డి నాగార్జున రెడ్డి, ముత్తుముల జయరాంరెడ్డి, కొండా శేశి రెడ్డి, కొండా వెంకటరెడ్డి, ముత్తుముల శ్రీరాముల రెడ్డి, నాగిరెడ్డి ఏడుకొండల రెడ్డి, ముత్తుముల రామసుబ్బారెడ్డి, దప్పిలి ఓబయ్య, సందు బ్రహ్మయ్య, వీరయ్య, ఓబులాపురం ఏసు, కారుమంచి పీరయ్య, గుడిమే డేవిడ్, మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను చూసి గెలిపించండి

### మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్ రెడ్డి



నిమ్మనపల్లె మేజర్ న్యూస్ : పార్టీల కతీతంగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథ కాలను చూసి ప్రజలు మదన పల్లె వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిమ్మనపల్లి మండలంలో శనివారం అభ్యర్థి నిసార్ అహ్మద్ తిప్పారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నిమ్మన పల్లి పెద్ద హరిజనవాడ, వెంగంవారి పల్లెలకు వెళ్ళగానే అభ్యర్థి నిసార్ అహ్మద్ కు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ప్రజా సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేసి వచ్చే ఎన్నికలలో నిసార్ అహమ్మద్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. గెలవగానే నిమ్మనపల్లికి డబుల్ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. బహుగా ప్రాజెక్టుకు హంద్రీనీవా జలాలను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కన్వీనర్ సదాశివరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## కూటమి బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దు



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : కూటమి బూటకపు హామీలను నమ్మి మోస పోవద్దని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు ప్రజలకు సూచించారు. శనివారం వారు నిమ్మనపల్లి మండలంలో వైసీపీ శ్రేణులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిం చే నాయకుడు జగన్మోహన్ రెడ్డి సీఎం జగన్ ను ఒంటరిగా ఎదుర్కొనే సత్తా లేక చంద్రబాబు నాయుడు జనసేన, బీజేపీతో జతకట్టాడని,ఎక్కడ ఏ అభ్యర్థిని నిలపాలో అర్థంకాక దిక్కుతోచని స్థితిలో పడిపోయారని ఏద్దేవా చేశారు.గతంలో 600 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని,ప్రస్తుతం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలే వైఎస్సార్సీపీకి గెలుపునకు సోపానాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు యధావిధిగా చేరాలంటే మరోసారి వైఎస్ఆర్సిపిని ఆదరించాలని,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పిటీసీ రమణారెడ్డి, ఎంపీపీ నరసింహులు, సర్పంచులు పెన్ చెంద్రాయుడు, మధు, నరేంద్ర, ఉషారాణి, శశిధర్ రెడ్డి, నాయకులు సాయి శేఖర్ రెడ్డి,సదాశివరెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## సైకిల్ వేగానికి ఫ్యాన్ రెక్కలు విరగడం ఖాయం

### ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా

### టిడిపిలోకి 100 కుటుంబాల చేరిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మండలం,కోళ్ల బైలు- 2 గ్రామ పంచాయతీ వెంకటేశ్వరపురం మద న పల్లి నియోజకవర్గ ఉమ్మ డి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఆధ్వర్యంలో వంద కుటుం బాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. స్థానిక యువ నాయకులు ఆర్. శ్రీని వాసులు నాయుడు అధ్యక్షతన,రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం సమక్షంలో కోళ్లబైలు -2 ఉప సర్పంచ్ శ్రీనాథ్,వార్డ్ మెంబర్లు ఈశ్వరయ్య,సుధాకర్,సోమశేఖర్లను ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కండు వా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే హరీష్, డిఎస్ యం.శివ, అమర, శంకర, సాంబ, రామకృష్ణ, మోహన, జయరాం, మంగేనాయక్, శివ, చిన్న రెడ్డి, అనురాధ, లక్ష్మీదేవి, జనా ర్దన్, చిన్న, సుకన్య, అశ్విని, ప్రసన్న,ప్రసాద్,కుమారి తదితర వైసీపీ ముఖ్య కార్యకర్తలు టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తుందన్నారు.టిడిపిపై విశ్వాసంతో పార్టీలోకి వచ్చిన వారందరికి అన్ని వేళల అండగా ఉండడం తో పాటు ఏలాంటి సమస్యలు వచ్చినా ముందు ఉంటామని పేర్కొన్నారు.పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అనం తరం బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ తమ పై నమ్మకంతో అధికార వైకాపా నుండి టిడిపిలోకి రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.వారికి టిడిపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.మే నెలలో జరిగే ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ను సైకిల్ గుర్తుపైన,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని పువ్వు గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించడానికి పూర్తిగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు,బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య,బ్యాంకు రమణ,స్థానిక పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న అరవ శ్రీధర్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ ఇంటింటి ప్రచారం కోసం కోడూరు మండ లం, సురపు రాజు పల్లి పంచాయతీ, ఎగువపల్లి, దిగువపల్లి, ఎస్ టి కాలనీ, అబ్బి రాజు గారి పల్లి, పన్నేటి పల్లి, పొట్టి రాజు గారి పల్లి, చంగల్ రాజు పల్లె, వి పి ఆర్ కండ్రిక, డోర్ టు డోర్ ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ నిమరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించాలని కోరిన రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి ఆరవ శ్రీధర్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా రూపొందిన తెలిపారు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాం అని అన్నారు 20 సంవత్సరాలుగా రైల్వే కోడూరులోఅభివృద్ధి జరగలేదని అది మేము చేసి చూపిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో, గడ్డం చంగల్ రాజు, ఉమాదేవి, అనిత దీప్తి, సంయుక్త, కృష్ణంరాజు, కట్ట గుండయ్య నాయుడు, పుష్పలత, కూటమి నాయ కులు ,కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 70 కుటుంబాలకు ఎన్డీఏ కూటమిలో చేరిక



యర్రగుంట్లమేజర్ న్యూస్ మండల పరిధిలోని వలస పల్లె గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డితో పాటు తన అనుచరవర్గం 50 కుటుంబాలు శనివారం జమ్మల మడుగు ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. కలమల్ల గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డితో పాటు తన అనుచర వర్గం 20 కుటుంబాలు ఆదినారాయణ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన అందరికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత న్యాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రాబోవు ఎన్డీఏ ప్రభుత్వంలో జమ్మల మడుగు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించుకుందామని తెలిపారు.

## స్టీల్ ప్లాంట్ కాంగ్రెస్ తోనే సాధ్యం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: కడప స్టీల్ ప్లాంట్ కాంగ్రెస్ తోనే సాధ్యమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. అధికారంలోకి వస్తే ప్రత్యేకహెూదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని జగన్ గత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చాక హామీని నెరవేర్చలేదన్నారు. అలాగే నిరుద్యోగ భృతిని తీసివేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయలేదన్నారు. దీంతో స్వయం ఉపాధి పథకాలు నిలిచిపోయాయన్నారు. పారిశ్రామిక వ్యతిరేక విధానాల వల్ల కొత్త పరిశ్రమలు రాలేదని, పాత పరిశ్రమలు మూతపడ్డాయని తెలిపారు. నిరుద్యోగ సమస్య నిర్మూలన, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కావాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని తులసిరెడ్డి అన్నారు.

## రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఒంటిమిట్ట టౌన్‌లోని రాష్ట్ర టిడిపి మహిళా కన్వీనర్ ఓబులేని సుబ్బమ్మ స్వగృహానికి శనివారం ఉదయం ఎన్నికల ప్రచార నిమిత్తం టిడిపి అభ్యరి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు సుగవాసి శ్రీనివాసులు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన ఆమె ఆధ్వర్యంలో ఆమె స్వగృహంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో రాజంపేట స్థానం నుంచి సుగవాసి. బాలసుబ్రమణ్యం తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేయుచున్నాడని కావున శక్తి వంచన లేకుండా తీవ్రంగా కృషి చేసి అధిక మెజార్టీతో గెలిపించినట్లయితే నియోజకవర్గం అభివృద్ధి పదంలో ఉంటుందని కార్యకర్తలు అందరూ ఏకతాటిపై నిలిచి గెలిపించాలన్నారు. అనంతరం ఆయన రాష్ట్ర లీగల్ సెల్ అడ్వకేట్ భవనాసి. రామదాసు, ఈశ్వర్ రెడ్డిల స్వగృహానికి వెళ్లి కలిసి మండలంలో జరిగే ఎన్నికల విషయాలపై చర్చించి బాలసుబ్రమణ్యాన్ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.

## కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### ఆది సతీమణి అరుణమ్మ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జమ్మలమడుగు అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి సతీమణి అరుణమ్మ తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని పదవ కౌన్సిల్ వార్డు నందు శనివారం ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా జండా చెట్టు మరియు దొండపాడు శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ యర్రగుంట్ల నగరవాసుల నీటి కష్టాలను తీర్చిన వ్యక్తి ఆదినారాయణ రెడ్డి అని, పట్టణంలోని ప్రతి మహిళకు గ్యాస్ సిలిండర్, కుట్టు మిషన్లు అతి తక్కువ ధరకే అందించారని ప్రజలకు గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ కమలం గుర్తుపై ఓటు వేసి ఆదినారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా, సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మల్లు గోపాల్ రెడ్డి, మాబు, జనసేన జగదీష్,సంజీవరెడ్డి, మేకల జగన్ మోహన్ రెడ్డి, హరి ఓబుల్ రెడ్డి,రమేష్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జంగం రెడ్డి, లాడ్జి అంకిరెడ్డి, కత్తి ప్రతాప్ రెడ్డి, నిర్జీ షరీఫ్, మల్లేష్, వెంకటేష్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ శత్రువు చంద్రబాబుతో చేతులు కలిపిన షర్మిల



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డికి బద్ధ శత్రువైన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో ముసురుపల్లి షర్మిల చేతులు కలిపి సొంత అన్న పైనే ఆరోపణలు చేయడం శోచనీయమని నూర్ బాష్ దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ ఓ. రసూల్, సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లాలు అన్నారు. శనివారం కడప అసెంబ్లీ నియోజకవర్గం పరిధి ప్రచారంలో భాగంగా వారు మాట్లా డుతూ ఈ రాష్టంలో ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు ఆపార్టీ తోక పార్టీ అయి న టీడీపీకి ఏమాత్రం లేదని వారు ధ్వజమెత్తారు ఎందుకంటే రాష్టాన్ని అడ్డ గోలు విభజించి అప్పులపాలు చేసిన కాంగ్రెస్ రెండు కళ్ళ సిద్ధంతామని చెప్పి విభజనకు సహకరించిన టీడీపీకి ఓటు అడిగే హక్కు లేదని దుయ్యబట్టారు వైస్సార్‌పై కేసులు పెట్టి విగ్రహాలు తొలగించిన చంద్రబాబుతో జతకట్టడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి చర్యల వల్ల వైయస్సార్ ఆత్మ శోభిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలను ప్రజలు విశ్వసించరని తెలిపారు. మైనారిటీ వర్గాలైన దూదేకులకు కొత్తగా పెళ్లి చేసుకొనే జంటకు షాదీతోఫా క్రింద రూ.50వేలు వస్తున్న తోఫాను రూ. లక్షకు పెంచి వీరు మైనారిటీలలో అంతర్భాగమే అని రుజువు చేసిన నాయకుడు జగనన్న అని చెప్పారు. పింజారి అర్ధముసలామాన్ దూదేకులోడా అని కించపరిస్తే ఐపీసీ సెక్షన్ 1860 కింద శిక్షర్హులు అని జీవో ఇచ్చిన ఘనత జగనన్నదని చెప్పారు. స్కూల్ పిల్లల టీసీలలో ఉన్న హిందూ దూదేకుల కాకుండా ముస్లిం దూదేకుల గా ఒక సర్కులర్ ఇచ్చిన నాయకుడు జగన్ పదవుల్లో 2 కార్పొరేషన్ ఛైర్మన్లు 2 మునిసిపల్ ఛైర్మన్లు 1మేయర్ అనేక రాష్ట్ర జిల్లా స్థాయి పదవులు ఇచ్చిన నాయకుడు జగన్నన్న అని చెప్పారు. కావున మనకు అన్ని విధాలుగా అండ గా ఉన్న నాయకుడు జగన్ ఆయకు ఓటు వేసి గెలిపంచుకొనే బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెద్దన్న మహ్మద్‌లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన అశ్వ 2కె24 - జాతీయ స్థాయి ఫెస్ట్



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు అశ్వ 2కె24 – జాతీయ స్థాయీ టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ శనివారం అట్టహాసంగా ముగిసింది.రెండవ రోజు ప్రముఖ గాయకులు అర్జున్ విజయ్,సిందూజా శ్రీనివాసన్ మరియు ఎం.పర్ణికలు వారి పాటలతో విద్యార్థులను, కళాశాల సిబ్బందిని అలరించారు.పోటెల్ సినిమా హీరో యువచంద్ర కృష్ణ మరియు సీతారామ్ సిత్రాలు సినిమా హీరో లక్ష్మణ మూర్తి మరియు వారి టీంలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను రంజింపజేశారు.అశ్వ 2కె24 కార్యక్రమంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతి, జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ కళాశాలలో ప్రతి ఏటా అశ్వ 2కె24 కార్యక్రమాన్ని విద్యార్థులకు ఒక పండుగల చేసుకుంటూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని,విద్యార్థులలో నైపుణ్యాలను బయటకు తీసుకురావడానికి ఈ అశ్వ 2కె24 ఒక మంచి వేదిక అని అన్నారు.విద్యార్థులలోని టెక్నికల్,కల్చరల్, స్పోర్ట్స్ గల నైపుణ్యలను ఇందులో ప్రదర్శిస్తారని,అంతే కాకుండా హీరో నిఖిల్, ప్రముఖ గాయకులు అర్జున్ విజయ్,సిందూజా శ్రీనివాసన్, ఎం.పర్ణికలు పాల్గొనడం ,విద్యార్థులను అలరించడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,నాదెళ్ల ద్వారకనాథ్ ప్రెసిడెంట్ ఆర్‌ఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కన్వీనర్ డాక్టర్ కమాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక,డ్యాన్స్ మరియు ఇతర కార్యక్రమాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## సుగవాసి అడుగులు

మొదటిపేజీ తరువాయి

రాజంపేట అని స్పష్టం చేసిన బాల సుబ్రహ్మణ్యం కుల వర్ణ రాజకీయాలను అనుకూలం చేసుకోవడంలో చాలా వరకు విజయంసాధించారు. సుగవాసి బ్రదర్స్ వ్యూహాలు ప్రత్యర్థులను ముప్పు తిప్పలు పెడుతూ ముందుకు వెళుతున్నారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబం కావడం, ఆయన తండ్రి సుగవాసి, పాలకొండ్రాయుడు ఒక పర్యాయం ఎంపీ, నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గా గెలుపొందడం, ఒక పర్యాయం స్వతంత్ర అభ్యర్థిగా, మరో పర్యాయం ఈ తరానికి తెలియని జనతాపార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. ఇది బాలసుబ్రమణ్యం జెడ్పీ ఛైర్మన్ గా పని చేయడం, అత్యంత విద్యావంతుడు కావడం, ఆయన సోదరుడు ప్రసాద్. బాబు ఇరువురుకి ముప్పైఏళ్ళ రాజకీయ అనుభవం ఉండడం తో బ్యాక్ డోర్ రాజకీయాలు చేయడం కానీ, స్వార్థం కోసం ఒకరిని బలిచేయడం వీరికి గిట్టవని, అందుకే రాజంపేటకు అన్ని విధాల న్యాయం జరిగేందుకు ముందు ఉంటానని ఆయన ప్రకటించడంతో అధిష్టానం కూడా అందుకు అనుకూలంగా ప్రకటన చేసింది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో టిడిపి గెలవబోయే మొదటి సీటు రాజంపేట అనేలా ఇక్కడ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పటికే టిడిపికి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు మద్దతు ఇవ్వడం, రెండు రోజుల క్రితం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ రాజంపేట జిల్లా కేంద్రం చేసి, రాజంపేటకు అన్ని విధాల న్యాయం చేస్తామని ప్రకటించడంతో ఇప్పుడు ఎక్కడ చూసినా సుగవాసి గెలుపు గురించి చర్చలు కొనసాగుతున్నాయి. మొత్తానికి రాజంపేటలో గెలుపు రేసులో టిడిపి ముందుందని, సుగవాసి అసెంబ్లీలో అడుగుపెట్టే రోజు అతి దగ్గరలో ఉందని పలువురు నాయకులు కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న లక్ష్యం

### జోరుగా వైకాపా ఎన్నికల ప్రచారం



వేంపల్లె, మేజర్‌న్యూస్:2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వైఎస్ ఆర్సిపి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. శనివారం మండలంలోని టి వెలమవారిపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి నేతలు ఇ.సి దినేష్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. మళ్లీ సిఎం జగన్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారన్నారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అన్ని వర్గాల వారికి సంక్షేమ పాలన అందించడం జగనన్నతోనే సాధ్యమైందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఆర్ శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, ఎంపీటీసీ శివశంకర్ రెడ్డి, సర్పంచ్ లతీఫా కృష్ణవేణి, వైఎస్ఆర్సిపి నాయకులు గజ్జల రామ్మోహన్ రెడ్డి, రుద్ర భాస్కర్ రెడ్డి, ఎద్దుల. కరుణాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, ఉమ్మినేని ఓబన్న, రవీంద్రారెడ్డి, అప్పారావు నాయుడు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాల మార్పు

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్,: మండలంలోని నందిమండలం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా విద్యుత్ స్తంభాలు ఇష్టం వచ్చినట్టు మారుస్తున్నారని ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయంలో పనిచేసే విద్యుత్ ఉద్యోగి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి అనుమతులు తీసుకోకుండా మూడు చోట్ల స్తంభాలు మార్చారని ప్రజలు తెలిపారు. దీనివల్ల గ్రామంలో సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు ను వివరణ కోరగా ఒక స్తంభం మాత్రమే మార్చినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విషయమై విచారణ జరిపి సదరు ఉద్యోగి పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పాస్ పోర్ట్ పోయినది**

**పుల్లంపేట మండలం అప్పయ్య రాజుపేట చెందిన సయ్యద్ సబిహా భర్త సయ్యద్ మహమ్మద్ సుల్తాన్ అను నాయక్క R8526393 నెంబర్ గల పాస్ పోర్ట్ ఏప్రిల్ 12వ తేదీన అప్పయ్య రాజు పేట నుండి పుల్లంపేటకు వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. కావున దయ వుంచి దొరికినవారు క్రింది నెంబర్‌కు సమాచారం అందించగలరు. ఫోన్: 9553218773**

## వైకాపాను మరోసారి ఆదరించండి

### డాక్టర్ సుధను గెలిపించాలి పిలుపు



పోరుమామిళ్ల మండలంలోని సుంకేసుల పల్లె ఈదులపల్లె గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సుధ , ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించామని, గ్రామాల్లోనే గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్ ను నిర్మించి నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు ను నాడు- నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు..మీకు, మీ కుటుంబానికి ఎవరు న్యాయం చేసి ఉంటే గుర్తించి వారికే ఓటు వేయాలన్నారు. ప్రతిపక్షాల మాటలు విని ప్రజలు మోసపోకూడదన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు రాజశేఖర్, సి భాష, జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, రవిచంద్ర రెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఇషాక్, పి శ్రీనివాసులు, ఆంజనేయులు, రుద్రవరం రాము, ప్రసాద్, జయరాం రెడ్డి, శివయ్య, పేరయ్య, ప్రసాదు, గంగయ్య, జెకె, కాశయ్య, జిల్లా సెల్ ప్రధాన కార్యదర్శి బాబు, యూత్ లీడర్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, పలు ప్రజాప్రతినిధులుపార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు



సిద్ధవటం , మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం బొగ్గిడివారిపల్లి గ్రామ పంచాయతీ లోని మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం బొగిడి ఓబుల్ రెడ్డి, వైకాపా పార్టీ వీడి రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, సోదరుడు జానకిరామ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సాధారణంగా పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఆయన వెంట వైకాపా పార్టీకి చెందిన 25 కుటుంబాలకు చెందిన వ్యక్తులు తెలుగుదేశం పార్టీలో చేరారు. విజయభాస్కర్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, రామాంజనేయులు, వెంకట సుబ్బారెడ్డి, రామ చంద్రారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డి, వెంకటరమణారెడ్డి,వెంకటపతి,వెంకటయ్య,వీరారెడ్డి, శివ నాదం, చంద్ర ఓబుల రెడ్డి వెంకటయ్య, వెంకటేష్, శివ, సుబ్బరాయుడు, గంగయ్య, లక్ష్మయ్య,, శివ, నరసింహ, పెద్ద పాలకొండయ్య ఓబులేసు, సుబ్బరాయుడు, నాగ ఓబయ్య, బాలయ్య, సుబ్బరాయుడు తదితర వైకాపా పార్టీకి చెందిన వ్యక్తులను సాధారణంగా ఆహ్వానించి కండువాలు వేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేత జానకిరామ్ మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో అందరూ మండలంలో ఉన్న తెలుగు తమ్ముళ్లు సమిష్టి కృషితో పార్టీ విజయం కోసం పని చేయాలని పార్టీ కోసం పని చేసిన వారికి అన్ని విధాల ఆదుకుంటామని ఆయన కార్యకర్తలకు తెలియజేశారు. మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి లేవని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు పార్టీ సీనియర్ నేత చెంచయ్య నాయుడు క్లస్టర్ ఇన్‌చార్జ్ దశరథ నాయుడు , మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, పార్టీ సీనియర్ నేత శంకర్ రెడ్డి, ఉపసర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్



ఖాజీపేట మేజర్‌న్యూస్: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎవరైనా ఘర్షణలకు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ హెచ్చరించారు. శనివారం దుంపలగట్టు గ్రామంలోని ఫ్యాక్షన్ డి మరియు క్రిటికల్ పోలింగ్‌స్టేషన్‌ను ఎస్పీ సిద్ధార్థ కౌశల్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను సమావేశపరిచి ఎన్నికలకు సంబంధించి అవగాహన కలిపిస్తూ గ్రామంలోని ప్రజలు ఎటువంటి ఘర్షణలకు పాల్పడకూడదని ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మైదుకూరు డి.ఎస్.పి టి.వెంకటేశులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ బి.రాజప్రభాకర్, సి.ఐలు రామాంజులు, శ్రీనాథ్ రెడ్డి, ఎస్.ఐలు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఖాజీపేట సిఐ రామాంజులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామరస్యంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి

### ఎస్ఐ ఆధ్వర్యంలో గ్రామాల్లో పోలీస్ కవాతు



రాజుపాళెం,మేజర్‌న్యూస్: గ్రామాల్లో సామరస్యంగా ఎన్నికలను నిర్వహించుకోవాలని ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవని రాజుపాళెం ఎస్.ఐ. పి. తులసి నాగప్రసాద్ హెచ్చరించారు శనివారం సాయంత్రం టంగుటూరు, వాసు దేవాపురం,ఉప్పలపాడు గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకోసం ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకారం అందిస్తామన్నారు. జరగబోయే శాసనసభ, పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించడం జరుగుతుందన్నారు.ఎవరైనా ఎన్నికల సమయంలో ఘర్షణలకు పాల్పడితే తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బారెడ్డి కేంద్ర భద్రత దళాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపాను గెలిపించండి

### పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కమలాపురం అసెంబ్లీ వైకాపా అభ్యర్థి పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కోరారు. వెల్లటూరు, రెడ్డిపల్లె, శవాస్కాన్పల్లె గ్రామాలలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా గెలిపిస్తే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వెల్లటూరు ఎంపీటీసీ నాగ మల్లారెడ్డి, పెండ్లిమర్రి రఘునాథరెడ్డి, మమ్ముసిద్ది పల్లె, శివ, హుస్సేన్, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్నలను గెలిపించాలి



కలసపాడు, మేజర్‌న్యూస్: జిల్లాలోని కడప పార్లమెంటు టీడీపీ అభ్యర్థిగా పోటీలో చదివిరాళ్ల భూపేష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గంలో కూటమి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొజ్జా రోశన్నకు ఓటు వేసి వేయించి గెలిపించాలని శనివారం కలసపాడు మండలంలో టిడిపి,బిజెపి, జనసేన కూటమి ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు భద్రయ్య, నాగేశ్వరావు, నారాయణరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న కుమారుడు కార్తీక్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు ఉదయమే లేచి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. నియోజక వర్గంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను, రైతన్నల కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల పార్టీ అధ్యక్షుడు. గోపవరం వెంకట్రాంరెడ్డి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ రంతు మండల జనసేన నాయకుడు భవనాసి ఈశ్వర్ రెడ్డి, నాయకత్వంలో కలసపాడు మండల జనసేన బిజెపి, తెలుగు దేశం మండల నాయకులు, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ పై రఘురాముని గురి

మొదటిపేజీ తరువాయి

ప్రత్యక్షంగా ప్రతి నాయకుడిని గుర్తుపట్టే చనువు శెట్టిపల్లికి ఉండడంతో ప్రజలలో సులువుగా మమేకమవుతున్నారు. మైదుకూరు నియోజకవర్గం ఆయనకు కొత్త కాకపోయినా ఈసారి గెలిచి హ్యాట్రిక్ సాధించి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వరవడిని సృష్టించాలని మండుటెండలోను ఎటువంటి అలుపు లేకుండా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇప్పటికే గెలుపుపై ధీమాతో వైసిపి నాయకులు కార్యకర్తలు నియోజకవర్గాన్ని చుట్టివేస్తూ శెట్టిపల్లి హ్యాట్రిక్ కాయమంటూ జోరుగా పందెం కూడా కాస్తున్నారు. కడప జిల్లా వైకాపా కి పెట్టని కోట. అందులో అత్యంత సీనియర్ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి. వివాదాలకు దూరంగా అభివృద్ధికి దగ్గరగా ఉండే ఈయన గెలుపు గ్యారెంటీ అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కూటమితో వచ్చిన మైదుకూరులో శెట్టిపల్లి విజయానికి డోకా లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు తథ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి ఆది, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అమలయ్యే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి జమ్మలమడుగు ఎమ్మెల్యేగా తనను కడప ఎంపీగా భూపేష్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జమ్మలమడుగు ఎన్డీఏ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. పెద్దమడియం మండలం చిన్న పసుపల గ్రామంలో 15 కుటుంబాల వారికి కండువా కప్పి ఎన్డీఏ కూటమిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి భూమేష్ రెడ్డిలు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం అధిక ధరలు పెంచి తమ సొంత ఆదాయమే పరమావధిగా పనిచేశారని, ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి చేయకుండా ఇబ్బందులు పెట్టారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్లమెంట్‌కు సైకిల్ గుర్తుకు, ఎమ్మెల్యేకు కమలం గుర్తుకు ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, పుల్లారెడ్డి, కుమార్ రెడ్డి, ప్రసాద్, ప్రభుదాస్, గౌస్ బాష, జమాల్ వల్లి తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, విజయ్ మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తెలుగుదేశం, బిజెపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు , దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : నేను 3 సార్లు ఎమ్మెల్యేగా జమ్మలమడుగు నియోజకవర్గాన్ని, మున్సిపాలిటీని ఏ విధంగా అభివృద్ధి చేశానో చూసి నాకు ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మె ల్యేగా ఆదరించి గెలిపించాలని ఎన్డీఏ కూటమి జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయం లో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు కేవలం అక్రమంగా ఇసుక రవాణా, త్రాగునీటి వ్యాపారం, గ్రావెల్ ఇసుక వ్యాపారం, చికెన్ సెంటర్‌లపై కమిషన్లు తీసుకోవడం తదితర మార్గాలలో వ్యాపారాలు చేస్తున్నారే తప్ప నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారు బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. నేను 3సార్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని రాజీవ్ నగర్ కాలనీ ఏర్పాటు చేసినట్లు, టిడ్కో గృహాలు ఏర్పాటు చేశారన్నారు. అలాగే జమ్మలమడుగు మున్సిపాలిటీలో నేషనల్ హైవే రోడ్లు, స్వచ్ఛమైన ప్యూరిఫైడ్ త్రాగునీటి కేంద్రాల ఏర్పాటు, అలాగే చిన్న సందులలో కూడా సిమెంట్ రోడ్ల ఏర్పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ సౌకర్యం మరియు నిరుద్యోగులకు ఎప్పటికప్పుడు జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపానన్నారు. అంతే కాకుండా రోగులకు తమ పెద్దలు దేవగుడి సుబ్బరామిరెడ్డి శంకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మం దులు పంపిణీ చేశామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఏమాత్రం లభించలేదని కేవలం వైయస్సార్ పార్టీ నాయకులకు తొత్తులుగా ఉండే వారికే సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా సీఎం జగనన్న ఉన్నారని కేవలం మాటలకే పరిమి తంగా ఉందని పేదసాధలకు సంక్షేమ ఫలాలు అందడంలో రాజకీయంగా పలుకుబడి ఉన్న వారికే అందుతున్నాయని అర్హులైన వారికి అందకుండా వైసిపి నాయకులు అడ్డు తగులుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జమ్మ లమడుగు నియోజకవర్గంలో ఇప్పటిదాకా అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన నన్ను చూసి బిజెపి పార్టీకి కమలం గుర్తుపై ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని అలాగే కడప జిల్లా ఎంపీగా వైఎస్ కు టుంబంపై పోటీ చేస్తున్న యువకుడు, విద్యావేత్త మరియు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి పనిచేసే దేవగుడి భూపేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఢిల్లీ గద్దెపై ఎంపీగా కూర్చోబెట్టి జిల్లాకు అన్ని రకాల సంక్షేమ ఫలాలు లభించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆది నారాయణ రెడ్డి పత్రికా ముఖంగా కోరా రు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## 60 కుటుంబాలు వైకాపానుంచి టిడిపిలో చేరిక



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని హసనాపురం పంచాయతీ గొల్లపల్లి కుచెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు పప్పిరెడ్డి సహదేవరెడ్డి ఆయన అనుచరులు అలాగే కట్టకింద హరిజనవాడకు చెందిన బండపల్లి అన్నయ్య మరో 30 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో మాజీ ఎమ్మెల్యే గడ కోట ద్వారకనాథరెడ్డి, రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్ర సాద్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పప్పిరెడ్డి సహదేవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, జయరామ్ రెడ్డి, గంగిరెడ్డి. ఇరుగులరెడ్డి, రవిశంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శివారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి. రామ సుబ్బారెడ్డి, ఆంజనేయ రెడ్డి, మరో 30 కుటుంబాలు, హరిజన వాడకు చెం దిన బండపల్లి అన్నయ్య, చిన్నయ్య, శెట్టిపల్లి వెంకటరమణ, కిష్టయ్య. చంద్ర, ఎద్దుల ఆంజనేయులు, నల్ల గుట్టపల్లి గ్రామం బీసీ కాలనీ చెందిన నాగే శ్వరరావు శనివారం టిడిపిలో చేరారు. అనంతరం గొల్లపల్లిలోని హరినాథ్ రెడ్డి స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ. రాయచోటి ఉమ్మడి అభ్యర్థులు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిలను. భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అన్నారు. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పై ప్రజలు మొగ్గు చూపుతున్నారని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం. బిజెపి. జనసేన. పార్టీలు విజయం సాధిస్తాయని రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రామాపురం మండలంలో తెలుగుదేశం పార్టీపై ప్రజలు మొగ్గు చూపిస్తున్నారని తమను ప్రజలు ఆదరించి గెలిపిస్తే రామాపురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి జెడ్పిటిసి సభ్యుడు రమేష్ రెడ్డి అనంపల్లి రాంప్రసాద్ రెడ్డి మదనమోహన్ రెడ్డి. పపిరెడ్డి సహదేవరెడ్డి. రఘునాథ్ రెడ్డి నేర్చేపల్లి సహజీవరెడ్డి. హరినాథ్ రెడ్డి రాజారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రమేష్ రెడ్డి ఇరుగుల్ రెడ్డి పక్కిరా రెడ్డి. చిన్న కృష్ణారెడ్డి ఖాదరవల్లి తెలుగుదేశం జనసేన ఉమ్మడి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి హయాంలోనే మైనార్టీ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి



ఆర్థిక ప్రయోజనాలు ముస్లిం మైనార్టీలకు బీసీలకు లభించాలంటే తప్పనిసరిగా అభివృద్ధికి బాటలు వేసే తెలుగుదేశం పార్టీ మద్దతు పలికిన బిజెపి టిడిపి జనసేన కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ కేవలం వైసిపి దౌర్జన్యాలు సమర్థవంతంగా అడ్డుకునేందుకు టిడిపి జనసేన బిజెపితో జట్టు కట్టాయని ఈ అంశానికి మతతత్వ రంగు పులిమి పబ్బం గడుపుకోవాలని వైసీపీ నేతలు కుట్రలకు పాల్పడుతున్నారని నిజానికి బిజెపి పాలనలో మైనార్టీలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరాలని ఆయన తెలిపారు అందువల్ల స్వార్థసంకుచిత రాజకీయాలకు భిన్నంగా ప్రజాస్వామ్య ప్రగతిశీల వాదులంతా కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో నిలిచారని కూటమి అభ్యర్థి అయిన తన గెలుపుకు వీరి సహాయ సహకారాలు ఎంతైనా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బిగ్ బాస్) టిడిపి పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్రెడ్డి రూరల్ పట్టణ అధ్యక్షుడు టీవీఎస్ రవి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ బిజెపి నాయకుడు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి డీలర్ షరీఫ్ సిమెంట్ షరీఫ్ జేటి చారి తెలుగు యువత నాయకుడు హరికృష్ణ భాష 23వ వార్డు టిడిపి ఇంచార్జ్ మాచుపల్లి కృష్ణారెడ్డి శంకర్ రెడ్డి యానాద్ రెడ్డి బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సమిష్టి కృషితో వైకాపా గెలిపిద్దాం

### కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి



బద్వేలు మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయడం ద్వారా జగన్మోహన్ రెడ్డిని సార్వత్రిక ఎన్నికలలో గెలిపించుకునేందుకు కృషి చేయాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు. శనివారం సిద్ధపటం రోడ్డులోని భోజిరెడ్డి కళ్యాణమండపంలో బద్వేలు అట్లూరు గోపవరం మండలాల వైయస్సార్సీపీ కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న బూత్ కమిటీలు క్లస్టర్ ఇన్‌చార్జులు మండల కమిటీలు పరస్పర అవగాహనతో వైయస్సార్సీపి ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా టిడిపి పాలనలో అభివృద్ధి పేరుతో జరిగిన అవినీతి తమ పార్టీ వారికే సంక్షేమ ఫలాలు అందేలా జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి స్వార్థ సంకుచిత టిడిపి విధానాలను ఎండగట్టాలని కోరారు వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిద్ధం సభలు మంచి ఫలితాలను ఇచ్చాయని ఇదే క్రమంలో వైసిపి పాలన భవిష్యత్తు లక్ష్యాలను గడపగడపకు చేర్చే విధంగా స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ ఏ పరిస్థితులలో అయినా వైసీపీ నాయకులకు కార్యకర్తలకు తాను అందుబాటులో ఉంటానని వైసిపి గెలుపే లక్ష్యంగా చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుధను, ఎంపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోఆర్డినేటర్ చల్లా మధుసూదన్ రెడ్డి. బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కరెంటు రమణారెడ్డి, ప్రజా ప్రతినిధులు చైర్మన్లు, వైస్ చైర్మన్లు జడ్పీటీసీలు, ఎంపీపీలు సర్పంచులు. కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు



## మరో మారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవ చేస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఈరోజు జమ్మలమడుగు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డి వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2 వసారి జగనన్న అవకాశం కల్పించారని మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు నాకు మరియు ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి అన్నకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరొకసారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోచి రెడ్డి, వైసీపీ నాయకులు చంద్రమౌళి గురివిరెడ్డి, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో సుందరయ్య కాలనీ, కమలమ్మ కాలనీ, గోపవరం మండలం వివిధ గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.డి. విజయ జ్యోతి ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఒక్కసారి ఎమ్మెల్యేగా విజయ జ్యోతిని, ఎంపీగా షర్మిలారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా వికలాంగులకు రూ.6వేలు వితంతువులకు వృద్ధాప్యులకు రూ.4వేలు ప్రతినెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తుందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ ఇండ్లు లేని పేద కుటుంబాలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇవన్నీ జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బద్వేలు కాంగ్రెస్ పార్టీ , పగడాల నరసింహ, సిపిఐ పార్టీ కార్యకర్తలుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# 60 కుటుంబాలు వైకాపానుంచి టిడిపిలో చేరిక



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని హసనాపురం పంచాయతీ గొల్లపల్లి కుచెందిన వైఎస్‌ఆర్సిపి సీనియర్ నాయకుడు పప్పిరెడ్డి సహదేవరెడ్డి ఆయన అనుచరులు అలాగే కట్టకింద హరిజనవాడకు చెందిన బండపల్లి అన్నయ్య మరో 30 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో మాజీ ఎమ్మెల్యే గడ కోట ద్వారకనాధరెడ్డి, రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్ర సాద్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పప్పిరెడ్డి సహదేవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, జయరామ్ రెడ్డి, గంగిరెడ్డి. ఇరుగులరెడ్డి, రవిశంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శివారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి. రామ సుబ్బారెడ్డి, ఆంజనేయ రెడ్డి, మరో 30 కుటుంబాలు, హరిజన వాడకు చెం దిన బండపల్లి అన్నయ్య, చిన్నయ్య, శెట్టిపల్లి వెంకటరమణ, కిష్టయ్య. చంద్ర, ఎద్దుల ఆంజనేయులు, నల్ల గుట్టపల్లి గ్రామం బీసీ కాలనీ చెందిన నాగే శ్వరరావు శనివారం టిడిపిలో చేరారు. అనంతరం గొల్లపల్లిలోని హరినాథ్ రెడ్డి స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ. రాయచోటి ఉమ్మడి అభ్యర్థులు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిలను. భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అన్నారు. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పై ప్రజలు మొగ్గు చూపుతున్నారని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం. బిజెపి. జనసేన. పార్టీలు విజయం సాధిస్తాయని రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రామాపురం మండలంలో తెలుగుదేశం పార్టీపై ప్రజలు మొగ్గు చూపిస్తున్నారని తమను ప్రజలు ఆదరించి గెలిపిస్తే రామా పురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి జెడ్పిటిసి సభ్యుడు రమేష్ రెడ్డి అనంపల్లి రాంప్రసాద్ రెడ్డి మదనమోహన్ రెడ్డి. పపిరెడ్డి సహదేవరెడ్డి. రఘునాథ్ రెడ్డి నేర్చేపల్లి సహజీవరెడ్డి. హరినాథ్ రెడ్డి రాజారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రమేష్ రెడ్డి ఇరుగుల్ రెడ్డి పక్కిరా రెడ్డి. చిన్న కృష్ణారెడ్డి ఖాదరవల్లి తెలుగుదేశం జనసేన ఉమ్మడి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి హాయాంలోనే మైనార్టీ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి



ఆర్థిక ప్రయోజనాలు ముస్లిం మైనార్టీలకు బీసీలకు లభించాలంటే తప్పనిసరిగా అభివృద్ధికి బాటలు వేసే తెలుగుదేశం పార్టీ మద్దతు పలికిన బిజెపి టిడిపి జనసేన కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ కేవలం వైసిపి దౌర్జన్యాలు సమర్థవంతంగా అడ్డుకునేందుకు టిడిపి జనసేన బిజెపితో జట్టు కట్టాయని ఈ అంశానికి మతతత్వ రంగు పులిమి పబ్బం గడుపుకోవాలని వైసీపీ నేతలు కుట్రలకు పాల్పడుతున్నారని నిజానికి బిజెపి పాలనలో మైనార్టీలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరాలని ఆయన తెలిపారు అందువల్ల స్వార్థసంకుచిత రాజకీయాలకు భిన్నంగా ప్రజాస్వామ్య ప్రగతిశీల వాదులంతా కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో నిలిచారని కూటమి అభ్యర్థి అయిన తన గెలుపుకు వీరి సహాయ సహకారాలు ఎంతైనా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బిగ్ బాస్) టిడిపి పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్రెడ్డి రూరల్ పట్టణ అధ్యక్షుడు టీవీఎస్ రవి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ బిజెపి నాయకుడు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి డీలర్ షరీఫ్ సిమెంట్ షరీఫ్ జేటి చారి తెలుగు యువత నాయకుడు హరికృష్ణ భాష 23వ వార్డు టిడిపి ఇంచార్జ్ మాచుపల్లి కృష్ణారెడ్డి శంకర్ రెడ్డి యానాద్ రెడ్డి బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : నేను 3 సార్లు ఎమ్మెల్యేగా జమ్మలమడుగు నియోజకవర్గాన్ని, మున్సిపాలిటీని ఏ విధంగా అభివృద్ధి చేశానో చూసి నాకు ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మె ల్యేగా ఆదరించి గెలిపించాలని ఎన్డీఏ కూటమి జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. శని వారం జమ్మలమడుగు పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయం లో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు కేవలం అక్రమంగా ఇసుక రవాణా, త్రాగునీటి వ్యాపారం, గ్రావెల్ ఇసుక వ్యాపారం, చికెన్ సెంటర్లపై కమిషన్లు తీసుకోవడం తదితర మార్గాలలో వ్యాపారాలు చేస్తున్నారే తప్ప నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారు బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. నేను 3సార్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని రాజీవ్ నగర్ కాలనీ ఏర్పాటు చేసినట్లు, టిడ్కో గృహాలు ఏర్పాటు చేశారన్నారు. అలాగే జమ్మలమడుగు మున్సిపాలిటీలో నేషనల్ హైవే రోడ్లు, స్వచ్ఛమైన ప్యూరిఫైడ్ త్రాగునీటి కేంద్రాల ఏర్పాటు, అలాగే చిన్న సందులలో కూడా సిమెంట్ రోడ్ల ఏర్పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ సౌకర్యం మరియు నిరుద్యోగులకు ఎప్పటికప్పుడు జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపానన్నారు. అంతే కాకుండా రోగులకు తమ పెద్దలు దేవగుడి సుబ్బరామిరెడ్డి శంకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మం దులు పంపిణీ చేశామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఏమాత్రం లభించలేదని కేవలం వైయస్సార్ పార్టీ నాయకులకు తొత్తులుగా ఉండే వారికే సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా సీఎం జగనన్న ఉన్నారని కేవలం మాటలకే పరిమి తంగా ఉందని పేదసాధలకు సంక్షేమ ఫలాలు అందడంలో రాజకీయంగా పలుకుబడి ఉన్న వారికే అందుతున్నాయని అర్హులైన వారికి అందకుండా వైసిపి నాయకులు అడ్డు తగులుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జమ్మ లమడుగు నియోజకవర్గంలో ఇప్పటిదాకా అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన నన్ను చూసి బిజెపి పార్టీకి కమలం గుర్తుపై ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని అలాగే కడప జిల్లా ఎంపీగా వైఎస్ కు టుంబంపై పోటీ చేస్తున్న యువకుడు, విద్యావేత్త మరియు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి పనిచేసే దేవగుడి భూపేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఢిల్లీ గద్దెపై ఎంపీగా కూర్చోబెట్టి జిల్లాకు అన్ని రకాల సంక్షేమ ఫలాలు లభించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆది నారాయణ రెడ్డి పత్రికా ముఖంగా కోరా రు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో వైకాపా గెలిపిద్దాం

### కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి



బద్వేలు మేజర్ న్యూస్: వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయడం ద్వారా జగన్మోహన్ రెడ్డిని సార్వత్రిక ఎన్నికలలో గెలిపించుకునేం దుకు కృషి చేయాలని వైఎస్‌ఆర్సిపి ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు. శనివారం సిద్ధపటం రోడ్డులోని భోజిరెడ్డి కళ్యాణమండపంలో బద్వేలు అట్లూరు గోప వరం మండలాల వైయస్సార్సీపీ కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న బూత్ కమి టీలు క్లస్టర్ ఇన్‌చార్జులు మండల కమిటీలు పరస్పర అవగాహనతో వైయ స్సార్సిపి ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ పథకాలపై ప్రజలకు అవ గాహన కల్పించాలన్నారు. ప్రధానంగా టిడిపి పాలనలో అభివృద్ధి పేరుతో జరిగిన అవినీతి తమ పార్టీ వారికే సంక్షేమ ఫలాలు అందేలా జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి స్వార్థ సంకుచిత టిడిపి విధానాలను ఎండగట్టాలని కోరారు వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిద్ధం సభలు మంచి ఫలితాలను ఇచ్చాయని ఇదే క్రమంలో వైసిపి పాలన భవిష్యత్తు లక్ష్యాలను గడపగడపకు చేర్చే విధంగా స్థానిక నాయకులు చర్యలు తీసు కోవాలన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ ఏ పరిస్థితులలో అయి నా వైసీపీ నాయకులకు కార్యకర్తలకు తాను అందుబాటులో ఉంటానని వైసిపి గెలుపే లక్ష్యంగా చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుధను, ఎంపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోఆర్డినేటర్ చల్లా మధుసూదన్ రెడ్డి. బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కరెంటు రమణారెడ్డి, ప్రజా ప్రతినిధులు చైర్మన్లు, వైస్ చైర్మన్లు జడ్పీటీసీలు, ఎంపీపీలు సర్పంచులు. కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు



## మరో మారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవ చేస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఈరోజు జమ్మలమడుగు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డి వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2 వసారి జగనన్న అవకాశం కల్పించారని మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు నాకు మరియు ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి అన్నకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరొకసారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోచి రెడ్డి, వైసీపీ నాయకులు చంద్రమౌళి గురివిరెడ్డి, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో సుందరయ్య కాలనీ, కమలమ్మ కాలనీ, గోపవరం మండలం వివి ధ గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి ఎన్.డి. విజయ జ్యోతి ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఒక్కసారి ఎమ్మెల్యేగా విజయ జ్యోతిని, ఎంపీగా షర్మిలారెడ్డిని గెలిపించాలని అభ్యర్థిం చారు అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి 10 సం వత్సరాల పాటు ప్రత్యేక హెూదా కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా విక లాంగులకు రూ.6వేలు వితంతువులకు వృద్ధాప్యులకు రూ.4వేలు ప్రతినెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తుందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ ఇండ్లు లేని పేద కుటుంబాలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇవన్నీ జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బద్వేలు కాంగ్రెస్ పార్టీ , పగడాల నరసింహ, సిపిఐ పార్టీ కార్యకర్తలుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటుహక్కును వినియోగించు కోవడం మన బాధ్యత

## కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్

కడప కార్పోరేషన్ మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య దేశంలో విలువైన ఓటుహక్కును వినియోగించు కోవడం పౌరులుగా మన బాధ్యత అని.. అర్హులయిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చుకోవాలని జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ సందేశం ఇచ్చారు. శనివారం సాయంత్రం "మన ఓటు, మన ధైర్యం, మన భవిత" అన్న నినాదంతో.. కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో.. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన కల్పించే బైక్ ర్యాలీని జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్ష కులు, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ఓటు హక్కు విలువను చాటి చెప్పేందుకు, కొత్త ఓటర్లను ప్రోత్సహిం చడంతో పాటు.. ఓటింగ్ నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేయడమే స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్టర్ పార్టీసిపేషన్) కార్యక్రమం ఉద్దేశం అన్నారు.ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భ యంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహక రించాలన్నారు. ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికలు వచ్చినప్పుడు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుం డా ఓటు హక్కును వినియోగించి నప్పుడే మంచి నాయకులు ఎన్నికై దేశ అభివృద్ధికి దోహదపడిన వార వుతారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారం తా ఓటు హక్కును పొంది, బాధ్యతగా.. ఓటుహక్కుని వినియో గించుకోవాలన్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా.. అమూల్య మైన, విలువైన ఓటుహక్కును సద్వినియోగించుకుని.. ప్రజాస్వామ్య దేశంలో పటిష్టమైన నాయకులను ఎన్నుకోవాలని యువ ఓటర్లకు ఆయన సందేశం ఇచ్చారు.

జిల్లాలో ప్రస్తుతం 16.39 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని.. వీరంతా ఓటును తమ హక్కుగా గుర్తించడం తో పాటు.. తమ బాధ్యతగా భవించాలన్నారు. అర్హత ఉన్న వారంతా ఖచ్చితంగా అవగాహనతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా.. పటిష్టమైన నాయ కున్ని ఎన్నుకున్న వారవుతారన్నారు. తద్వారా సమాజానికి ఉపయోగపడే నాయకుల పరిపాలన అందుతోం దన్నారు. గత శాసన సభా ఎన్నికల కు జిల్లాలో 70 శాతం పైగా వోటింగ్ శాతం నమోదు కావడం శుభపరిణా మం అన్నారు. అనంతరం మతం, జాతి, కులం, వర్గం, భాష వంటి తేడాలు లేకుండా.. ఎటువంటి ఒత్తిడులకు ప్రభా వితం కాకుండా.. ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని తెలుపుతూ.. బ్యానర్ పై సంతకాలు చేశారు.

### ఆకట్టుకున్న బైకు ర్యాలీ

స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నగరంలోని రాజీవ్ మార్గ్ వద్ద నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ ప్రారంభించగా.. సంధ్య సర్కిల్, ఐటీఐ సర్కిల్, బిల్టఅప్ సర్కిల్, 2వ గాంధీ విగ్రహం, అల్మాస్ పేట మీదుగా.. మసాపేట, అన్నమయ్య సర్కిల్, అప్సర సర్కిల్, వై. జంక్షన్ నుండి అంబెద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ జరిగింది. ఈ భారీ ర్యాలీలో ఓటర్లలో అవగాహనను పెంచే నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటీసీ మీరా ప్రసాద్, స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎ.నాగే శ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికా రులు, సచ్చంద సంస్థల ప్రతినిధులు, యువ ఓటర్లు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# టిడిపి ప్రచార వాహనానికి నిప్పుపెట్టడం దుర్మార్గపు చర్య

## రాజంపేట పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె, మేజర్ న్యూస్ : రాజకీయంగా ప్రత్యక్షం గా టిడిపిని ఎదుర్కోలేక దొంగచాటుగా దుశ్చర్య లకు పాల్పడటం వైసీపీ మూకలకు అలవాటుగా మారిం దని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జేవెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు రోజు లుగా కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి తనూజా రెడ్డి వాల్మీకిపురంలో నిర్వహిస్తున్న ప్రచారానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ అల్లరి మూకలు టీడీపీ ప్రచార రథాన్ని నిప్పు పెట్టడాన్ని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఖండించారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు అన్వర్ బాషా, ప్రభాకర్, ముంబాయి దుర్గా, శివకృష్ణ, రామన్న, మహేష్ రెడ్డి, వెంకట రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.జే. వెంకటేష్ మాట్లాడుతూ ముఖాలకు మాస్క్ ధరించిన కొందరు వ్యక్తులు నిప్పంటించిన ఘటన శోచనీయ మన్నారు. సుదీర్ఘ కాలంగా రాజకీయ చరిత్ర కలిగిన నల్లారి కుటుంబం ఎంతో సౌమ్యులు అన్నారు. వాల్మీకి పురం మండలంలోని విఠలం ప్రధాన రహదారిలో జరిగిన ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిం చాలని కోరారు. కొంతమంది అధికారులు చింత చచ్చిన పులుపు చావదు అన్న చందంగా పోలీసులు వ్యవహరించడం తగదన్నారు. ఎమ్మెల్యే చింతల కనుసన్నల్లో ఘటన జరిగి నట్లు ఆరోపించారు. జరిగిన ఘటనపై పోలీసులు విచా రణ చేపట్టి ఘటనకు పాల్పడిన వారిని వెంటనే శిక్షిం చాలని, నియోజకవర్గంలో టీడీపీ వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక చేతగాని వైసీపీ నాయకుల నిర్వాకం అన్నారు. ఉపాధి కోసం బాడుగకు వుంచిన వాహనంపై మీ ప్రతా పం ఏమిటని ప్రశ్నించారు.పేదవాడు బాడుగకు వాహనం వుంచితే వారిపై ఇలా చేయడం ఏమిటని ప్రశ్నించారు.ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# అశ్వితను అభినందించిన అమర్నాథ్ రెడ్డి

రాజంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిన రాజంపేట అన్నపూర్ణ హొటల్ యజమాని సనిశెట్టి మురళి కుమార్తె భస్విత ను శనివారం వైయస్సార్సీపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. చదువుల తల్లి బశ్విత భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.



# నేడు దేవరెద్దు వేలుపు..

పెద్దమండ్యం, మేజర్ న్యూస్, ఏప్రిల్ 26: పెద్దమండ్యం మండలంలోని కుషావతీ నది తీరాన వెలసిన పెద్దమండ్యం పంచాయతీ మిట్టమాలపల్లి సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవరెద్దు ఏలుపు ఆదివారం జరుగునని దేవరెద్దు ఇలుగాపులు,గ్రామస్తులు తెలిపారు.సాయంత్రం దేవరెద్దును మేళతాలతో,అతి వైభవముగా మెరావణితో మాలిలో పొదిచేరుకుని ఆ తర్వాత రాత్రి రెండు దేవరెద్దు నాణ్యాలు, రెండు చేలగోళ్ళు నాణ్యాలు, పొది నాణ్యములు తో బాణాసంచాలతో అతి వైభవముగా ఏలుపు జరుగు తుంది, తరువాత సోమవారం దేవరెద్దు భక్తులు పట్టుట జరుగుతుంది అని మిట్ట వాండ్లపల్లి దేవరెద్దు గ్రామస్తులు తెలిపారు.

# ఉపాధి పనుల్లో నాణ్యత పెంచండి

## అన్నమయ్య జిల్లా పిడి మద్దిలేటి



రామాపురం :ఉపాధి హామీ పథకం పనుల్లో నానిత పెంచే విధంగా చూడాలని అన్నమయ్య జిల్లా పిడి మదిలేటి ఉపాధి సిబ్బందికి సూచించారు. మండలంలోని నలుగుట్టపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కూలీల మాస్టర్ ను ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ రోజుకు కూలి ఎంత పడుతుంది అని కోలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 6గంటల నుంచి 11 గంటల వరకు ఉపాధి పనులు చేస్తే మనిషికి కూలికి 300 రూపాయలు వచ్చే విధంగా పనిచేయాలని అన్నారు. మండల వ్యాప్తంగా కూలీలు ఎంతమంది ఉపాధి పని చేస్తున్నారని సిబ్బందిని అడగ్గా 5260 మంది పనులు చేస్తున్నారని ఫీల్డ్ సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పనులు కావలసిన వారికి వెంటనే పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీకాంత్ రెడ్డి. బి .ఎఫ్. టి. బాబు. ఫీల్డ్ సిబ్బంది. కూలీలు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఆయిల్ బాల్స్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మండలం లోని కామనూరు పి హె చ్ సీ పరిధి లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల పెరుగుదలను లార్వా దశ లోనే అరికట్టేందుకు నీటిలో ఆయిల్ బాల్స్ ను మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ మహిళా ఆరోగ్య కార్యకర్త ప్రమీల ఆశ మేరీ తదితరులు పాల్గొన్నారు.

# బుసిరెడ్డి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి

కాశి నాయన మేజర్ న్యూస్: కాశి నాయన మండలంలోని పిట్టిగుంట గ్రామంలో శనివారం బుసిరెడ్డి కృష్ణారెడ్డి గారి కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకలలో టూరిజం రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణా రెడ్డి పాల్గొని వధూ వరులను దీవించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి బద్వేల్ నియోజక వర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి మరియు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వివాహ వేడుకలలో పాల్గొన్నారు. వైసిపి ముఖ్య నాయకులు వివాహానికి విచ్చేసినందుకు కృష్ణారెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.



# బస్సు ఢీకొని మహిళ దుర్మరణం

పెండ్లిమర్రి మేజర్ న్యూస్: మండలంలోని తిప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీ వాణి (38) అనే మహిళ శనివారం ఆళ్లగడ్డ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. భర్త కృష్ణారెడ్డి తో కలిసి ఆళ్లగడ్డ లోని బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఆళ్లగడ్డ పట్టణ సమీపంలో ఏపీ గోడౌన్ వద్ద వీరు వెళుతున్న మోటార్ సైకిల్ ను ప్రైవేట్ బస్సు వెనకనుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో శ్రీవాణి అక్కడికక్కడే మృతి చెందారు. కృష్ణారెడ్డికి గాయాలయ్యాయి.

# ఉరుసుకు రూ 30 వేలు విరాళం



రాజంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మందరం గ్రామంలో నిర్వహించే ఉరుసు ఉత్సవానికి ఏపీఐఐసి డైరెక్టర్ తంబెల్ల వేణుగోపాల్ రెడ్డి శనివారం ఆ గ్రామస్తులకు రూ 30 వేలు విరాళం అందజేశారు. మే మూడవ తేదీన జరగబోయే ఈ కార్యక్రమానికి మందరం గ్రామస్తులు శనివారం వేణుగోపాల్ రెడ్డి ని కలిసి ఆహ్వానించారు. ప్రతి ఏటా మందరంలో ఉరుసు కార్యక్రమాన్ని వేణుగోపాల్ రెడ్డే నిర్వహించే వారని, ఈ ఏడు కూడా గురుసు మహొత్సవాన్ని ఆయన చేతుల మీదుగా జరిపించాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల ఆకాంక్ష మేరకు ఉరుసు మహొత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

### తీవ్ర గాయాలై రక్తస్రావంతో యువకుడు

ఒంటిమిట్ట మేజర్ న్యూస్ 27 ఒంటిమిట్ట మండలం మలకాటిపల్లె సాలాబాద్ గ్రామాల సమీపంలో ఉన్న అంకాలమ్మ గుడి ఎదురుగా ఉన్న క్రికెట్ గ్రౌండ్లో శనివారం ఉదయం ఒక యువకుడు తీవ్ర గాయాలతో రక్తస్రావమై అపస్మారక స్థితిలో పడి ఉండడం జరిగింది. ఉదయం కావడం చేత పొలానికి వెళ్తున్న స్థానికులు 108 వాహనానికి, పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, 108 వాహన ఇబ్బంది భాస్కర్ సంఘటన స్థలానికి చేరుకొని కడప రిమ్స్కు తరలించడం జరిగింది. సిద్ధవటం మండలం సిద్ధవటం ఎగువపేట ఎస్. మౌలాలిగౌస్ బాషాగా గుర్తించారు. తెలిసిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి సబ్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నాడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్‌లో అధికరేట్ల అమ్ముతున్న దుకాణ యాజమాన్యులు..

# పట్టించుకోని ఆర్టీసీ అధికారులు..

బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ ఆర్టీసీ బస్టాండులో అమలుకు నోచుకోని ఎమ్మార్పీ ధరలు బద్వేలు ప్రాంతాలే కాకుండా నెల్లూరు బెంగళూరు వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో నిత్యం జనసమర్థంతో ఉండే బద్వేలు ఆర్టీసీ ప్రాంగణంలో దుకాణదారులు తమ ఇష్టమైన ధరలకు శీతల పానీయాలు, బిస్కెట్లు తదితర తినుబండారాల అమ్మకంలో నిబంధనలకు నీళ్లు వదిలి ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు బహిరంగంగా అమ్ముతున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన ప్రయాణికులకు దుకాణదారులకు నిత్యం వివాదాలు చోటు చేసుకుంటున్నాయి సాధారణంగా ప్రజా ఉత్పత్తుల అన్నిటిపైన ప్రభుత్వం ఎమ్మార్పీ రిటైల్ ప్రైస్ ఆర్ఎంఆర్పి రికమండేడ్ మాక్సిమం రిటైల్ ప్రైస్ ధరలను ముద్రించి ఉన్నప్పటికీ కూలింగ్ చార్జీల పేరుతో శీతల పానీయాల మీద దుకాణం ఏర్పాటుకు నిర్వహించిన టెండర్లలో తాము అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టామని వీటన్నిటిని కలుపుకొని చెప్పిన ధరకు కొనుగోలు చేయాల్సిందేనని దుకాణదారులు ప్రయాణికులతో వాదనలకు దిగుతున్నారు పెరిగిన బస్సు చార్జీలతోనే కాకుండా ఎండ వేడిమిని తట్టుకోలేక గుక్కెడు నీళు తాగిన అధిక ధరలు పెట్టి కొనుగోలు చేయవలసి వస్తుందని ప్రయాణికులు వాపోయారు ఆర్టీసీ ప్రాంగణంలో త్రాగునీటి వసతి కల్పించవలసిన అధికారులు దుకాణదారులకు మద్దతుగా ఏ విధమైన మంచినీటి సౌకర్యం కల్పించక పోవడం విడ్డూరంగా ఉంది ఊరంతా చలివేంద్రాలను నిర్మించి దాతలు మంచి నీటి వితరణ సౌకర్యం ఉచితంగా కల్పిస్తుంటే దోపిడీకి గురవుతున్న ప్రయాణి



కుల గురించి ఆర్టీసీ అధికారులు ఎందుకు విస్మరించారో అర్థం కావడంలేదు ఈ అంశంపై ఆర్టీసీ డిఎం ను వివరణ కోరగా ఆర్టీసీ ప్రాంగణంలో ఈ తరహా సమస్యలు ఏమైనా ఉంటే ద్రుష్టికి తీసుకురావాలని కంప్లైంట్ బుక్ ఏర్పాటు చేశామని ప్రయాణికులు ఎవరైనా అసౌకర్యానికి గురవుతే ప్రజలు అంశాన్ని ఫిర్యాదుల పుస్తకంలో నమోదు చేయాలని కోరారు ప్రయాణికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రజలు సహకరించాలని కోరారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

### రాష్ట్ర అవార్డు గ్రహీత దాదాపీర్



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలో నల్లగొండు పల్లె గ్రామములో తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నల్లగొండు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జె.వి.వి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. ఖాసీం వల్లి పిలుపునిచ్చారు. వైయస్సార్ కడప జిల్లా, కలసపాడు మండలంలోని నల్లగొండు పల్లి గ్రామంలో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించి డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెబుతామని ఎస్. ఖాసీం వల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు ఎమ్మెల్యే పదవికి

### 24 నామినేషన్లు ఆమోదం - 9 నామినేషన్లు తిరస్కరణ
### ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నియోజకవర్గంలోని ఆయా పార్టీలకు చెందిన 33 మంది ప్రతినిధులు దాదాపు 46 నామినేషన్లు దాఖలు చేసినట్లు జమ్మలమడుగు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇప్పటి వరకు వేసిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి 46 నామినేషన్ పత్రాలలో 24 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించినట్లు, వివిధ కారణాలతో 9 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

# విజయవంతంగా విరామ బైబిల్ పాఠశాల



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు,సిద్ధవటం రోడ్డు, సి.యస్.ఐ.సెయింట్ పాల్ చర్చ్ ఆధ్వర్యంలో గత మూడు దినములుగా వెకేషనల్ బైబిల్ స్కూల్, విరామ బైబిల్ పాఠశాలను నిర్వహించడం అయినది బద్వేలు, పరిసర ప్రాంతంలోని పిల్లలు దాదపు 200 మంది బాల బాలికలు ఈ ప్రత్యేక కార్యక్రమలలో పాల్గొని బైబిల్ లోని ఉపమానాలను తెలుసుకోవడం, అభినయ గీతాలను నేర్చుకుని ప్రదర్శించటం, కరత వాక్యాలు నేర్చుకోవడం, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం జరిగినది చివరి రోజు మూడోదినం చర్చి ప్రాంగణం నుంచి ఉదయం 8 గంటలకు పిల్లలందరూ ప్రదర్శనగా బయలుదేరి నాలుగు రోడ్ల కూడలి వరకు వెళ్లి తిరుగా చర్చి వద్దకు చేరుకొని చివరి దిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ మూడు దినముల కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరులు రెవ.యం.యఫ్.యస్. ఆనందకుమార్, రెవ.జి. డబ్ల్యూ.స్వరాజ్ జీవన్ బాబు,సంఘ సెక్రటరీ జి.కె.ఎ.ఎడ్వర్డ్,ట్రెజరర్ యం.సునీల్ కుమార్, కౌన్సిల్ నెంబర్ యన్. జ్యోతి,, డినరీ కమిటీ మెంబర్ సిరంగి దేవానందం,సుజాత,స్త్రీల విభాగపు సెక్రటరీ జి.ఆర్.జానకమ్మ, సండే స్కూల్ టీచర్స్, ఎ. జోస్న, వి.నిర్మలా, వి.రోహిణి, జి.సునీత, జీవన్, ప్రశాంతి, పి.ఆర్.పి శిరీష,దేవమని,సుచరిత రోహిణి, వాసంతి, తదితరులు సంఘములోని అనేకమంది చిన్నారులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు.

# నేడు వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల టౌన్ మేజర్‌న్యూస్: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక పులివెందులలోని వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో సాయంత్రం 5.40 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాట్యాచార్యులు మానస, మానస నృత్య కళా కేంద్రం, ధర్మవరం వారిచే క్లాసికల్, జానపద, వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడును. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# మిట్స్ కళాశాలలో ఈఏపీసెట్-2024 నమూనా పరీక్ష



కురబలకోట,మేజర్‌న్యూస్: అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఇంటర్ రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు నమూనా ఈఏపీసెట్ ని శనివారం నిర్వహించారు.ఈ పరీక్షకు 1024 మంది విద్యార్థులు పాల్గొని నమూనా పరీక్షను రాసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షను ఆన్లైన్ ద్వారా నిర్వహించినట్లు,విద్యార్థులు కంప్యూటర్ ద్వారా పరీక్షను రాసినట్లు ఆయన వివరించారు.విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా ఈఏపీసెట్ ని నిర్వహిస్తుంది.కావున విద్యార్థులకు ఆన్లైన్ పరీక్షపై అవగాహన కొరకు కళాశాలలో ఈ పరీక్షను నిర్వహించినట్లు,ఆదివారము అనగా ఏప్రిల్ 28వ తేదీన కూడా ఈ పరీక్షను ఆన్లైన్ ద్వారా కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని,ఆసక్తిగల విద్యార్థులు నేరుగా కలశాలకు రావచ్చని ఆయన అన్నారు. 3 గంటల సేపు ఈ పరీక్ష ఉంటుందని, విద్యార్థులకు అనుభవం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# టిడిపికి ఓటు వేద్దాం.. అభివృద్ధిని సాధిద్దాం

చిన్నమండేం మేజర్‌న్యూస్: రాయచోటి నియోజవర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఓటు వేదాం మన రాయచోటిని అభివృద్ధి చేసుకుందామంటూ చిన్నమండెం మండల కేంద్రంలోని చావిడికుంట, అరబ్ స్ట్రీట్, ఉర్దూ స్కూల్, అలప్ ఖాన్ వీదిల్లో టిడిపి నాయకుడు బొంబాయి ఏజాజ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అందరికి అందుబాటులో వుండే వ్యక్తి రాంప్రసాద్ రెడ్డి అని ఆయన అధికారంలోకి రాబోతున్న టిడిపి పార్టీ నుంచి పోటీ చేస్తుండడంతో మనమందరం కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఏజాజ్ కోరారు. భారీ మెజారిటీతో గెలిపిస్తే అంత భారీ నిధులతో మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తమ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డికి వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు, వందలాదిమంది కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎలీము ప్రార్థనా మందిరంలో ప్రత్యేక కూడికలు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: నగరం లోని మాసాపేట కొత్త కొట్టాలులో ఉన్న ఎలీము ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనా కూడికలు ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి 1:30 వరకు ఉన్నాయిని ఆ చర్చి పాస్టర్ దాసరి సుధాకర్, పాస్టరమ్మ సువర్ణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ముఖ్య ప్రసంగీలుకుగా డా॥ ప్రసన్న కుమార్ పాల్గొంటారని తెలిపారు. అందరూ ప్రార్థనల్లో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. అందరికీ ప్రభువు నామములో వందనాలు తెలుపుతున్నామని చెప్పారు. ప్రార్థన అనంతరం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.

# అగ్రకులాల భూమిలో నాటిన కంచె కూసాలను విరగొట్టిన ఎస్సీలు

## సీఐకు ఫిర్యాదు



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు మండలం రేగల్లు గ్రామం కూరపర్తి వారి పల్లికు చెందిన చంద్రారెడ్డి తన భూమిలో నాటుకున్న ముళ్ళ కూసాల కంచెను భూమి పక్కలో ఉన్న శెట్టిపల్లి చెందిన ఎస్సీలు కంచె రాతి కూసాలను పగలగొట్టినట్టు చంద్రారెడ్డి శనివారం సీఐ మోహన్ రెడ్డి కు ఫిర్యాదు చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రేగల్లు గ్రామం సర్వేనెంబర్ 284 లో 2 ఎకరాల 94 సెంట్లు భూమి నా పేరుతో ఉన్నది. సదరు భూమిని సాగు చేసుకుంటున్నాము. నా భూమి ఆనుకుని పక్కలో శెట్టిపల్లి దళిత వాడ ఉన్నది. ఆ దళిత వాడకు చెందిన గంగారపు గంగయ్య వెంకటేష్ ,ప్రసాద్, మహేష్ అనువారు తరచూ నా భూమి పై ఆక్రమణలకు ప్రయత్నిస్తుండగా నేను పీలేరు కోర్టులో 2001లో దావా వేసినాను 9 సంవత్సరాలు కేసు నడిచింది నెంబర్ ఓ యస్ 104/2001, ఐ ఎ నెంబరు 517/2010 లో నాకు అనుకూలమైన తీర్పు వచ్చినది. ఈ సంవత్సరం జనవరి 3వ తేదీన పోలీసులు వారి సమక్షంలో రెవిన్యూ వారు సర్వే చేసినారు. శనివారం తెల్లవారుజాము నా పొలం చుట్టూ నాటిన రాతికూసాలను పగలగొట్టి ఫెన్సింగ్‌ను పడగొట్టి నట్టు ఇట్లుం చంద్రారెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు.